ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ : 9440897445, 8074636674

శుక్రవారం 17 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 24 | Friday 17 April 2026 | Vol.No 28 Issue No .24 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

# చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

- లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు
- డివిజన్ కోరిన విపక్ష సభ్యులు..స్పీకర్ అంగీకరాం
- సభ ఆమోదంతో బిల్లులు ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి






న్యూఢిల్లీ,ఏప్రిల్16 : దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. మిగతా 2లో..

## మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

- ఇందులో ఎలాంటి రాజకీయం లేదు
- 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు
- వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది
- దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు
- మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం



## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి
- ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్
- అమెరికా పెట్టుబడిదారులకు తెలియ చేయండి
- అమెరికన్ నేషనల్ వార్ కాలేజీ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఏప్రిల్16 : తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమయ్యారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మిగతా 2లో..

## పక్కా ప్లాన్ ప్రకారమే సమావేశాలు

- లోక్‌సభ సీట్లు పెంచడంపైనే మా దృష్టి
- మహిళా రిజర్వేషన్లను ఎవ్వరూ వ్యతిరేకించడం లేదు
- చాణుక్యుడు బతికుంటే మీ కుయుక్తికి ఆశ్చర్య పోయేవాడు
- లోక్‌సభలో ప్రియాంక సెటైర్లు...అమిత్‌షా నవ్వులు



మిగతా 2లో..

## 2024లోనే ఎందుకు అమలు చేయలేదు

- కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ అభ్యంతరం
- కులగణన లేకుండా చేపట్టడంలో తొందరెందుకున్న అఖిలేశ్
- విపక్షాల అభ్యంతరాలను తోసిపుచ్చిన అమిత్ షా
- తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య
- ఎపిలో 25 నుంచి 38కి పెరుగుదల
- డీలిమిటేషన్‌పై హోంమంత్రి అమిత్ షా వెల్లడి
- దక్షిణాదికి అన్యాయం జరగదని వివరణ



న్యూఢిల్లీ,ఏప్రిల్16 : చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా విపక్షాలు తమ అభ్యంతరాలను లేవనెత్తగా.. వాటిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. 2024లో మహిళా రిజర్వేన్లను ఎందుకు అమలు చేయలేదని లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టడానికి ముందు జరిగిన చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. 2023లోనే ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చామన్నారు. రాజ్యాంగాన్ని ప్రభుత్వం హైజాక్ చేస్తోందన్నారు. దీనిపై అమిత్‌షా స్పందిస్తూ.. బిల్లు ప్రవేశపెట్టకుండానే ఎలా ప్రశ్నిస్తారని అసహనం వ్యక్తంచేశారు. బిల్లు సభలో ప్రవేశపెట్టిన తర్వాత సభ్యులు తమ అభిప్రాయాలు మిగతా 2లో..

## మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

- ప్రధాని మోడీ మొదలు తేజస్వీ వరకు అందరిదీ అదేతీరు
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్16 :పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్ –పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. స్వయంగా



ప్రధానమంత్రి మోదీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు మిగతా 2లో..

## నిప్పల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

- రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత
- భానుడి భగభగలతోఇంటికే పరిమితం అయిన జనం
- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

హైదరాబాద్,ఏప్రిల్16 : ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న వాతావరణం చోటు చేసుకుంది. కొన్నిచోట్ల అకాల వర్షాలు, పలుచోట్ల వడగళ్ల వర్షం, చూసాం. ఇప్పుడు ఉన్నట్టుండి వడగాడ్పులు మిగతా 2లో..

## డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

- ఉత్తరాది దక్షిణాది అంటూ విభజన రేఖలు,
- మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



హైదరాబాద్,ఏప్రిల్16 : కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుఆరోపించారు. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోందన్నారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు. రేవంత్ రెడ్డి నార్త్ సౌత్ డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ మిగతా 2లో..

## మహిళా బిల్లు, పునర్విభజనపై మొసలి కన్నీళ్లు

- డిఎంకె తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి తేజస్వీ సూర్య
- రేవంత్ హైబ్రీడ్ మోడల్‌పైనా ఆగ్రహం
- కాంగ్రెస్ తీరుపై మండిపడుతూ..ఏపి విభజనపై వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,ఏప్రిల్16 : లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరుగుతున్న చర్చ సందర్భంగా కర్ణాటకకు చెందిన బీజేపీ యువ ఎంపీ తేజస్వి సూర్య విపక్షాలపై, ప్రధానంగా డీఎంకే పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే తెలంగాణ సిఎం మిగతా 2లో..

## తేజస్వి ఎంపి సభ్యత్వం రద్దు చేయాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్య



హైదరాబాద్,ఏప్రిల్16 : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తేజస్వి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా మిగతా 2లో..

## దేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో సాగాలి

- మహిళా బిల్లు నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పోస్ట్

అమరావతి,ఏప్రిల్16 : భారతదేశం ఈరోజు నారీ శక్తిని గౌరవిస్తూ దేశంలోని మహిళలు వివిధ రంగాల్లో సాధిస్తున్న అసాధారణ విజయాలను వేడుక చేసుకుంటోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పవన్ ఎక్స్ వేదికగా స్పందించారు. చెస్ బోర్డు నుంచి ఒలింపిక్ పోడియం వరకు భారతీయ మహిళలు దేశానికి స్ఫూర్తిని అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల సైప్రస్‌లో జరిగిన మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో ఆర్.వైశాలి చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ మిగతా 2లో..



## మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- బొలెరోను ఢీకొన్న రెడీమిక్స్ వాహనం
- ప్రమాదంలో 8మంది మృతి..పలువురికి గాయాలు
- మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు



కర్నూలు,ఏప్రిల్16 : కర్నూలు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం మండలం చిలకలడోన వద్ద బొలెరో వాహనం–రెడీమిక్స్ లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది మృతిచెందగా.. మిగతా 2లో..

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన

- పనులను ఎస్ఎమ్‌సీలకు అప్పగించాలి
- స్కూళ్లలో ప్రవేశాల పెంపునకు డోర్ టు డోర్ క్యాంపెయిన్
- మంత్రి నారా లోకేశ్ ఆదేశాలు



అమరావతి,ఏప్రిల్16 : పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను ఎస్ఎమ్‌సీలకు అప్పగించాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను 3 స్టార్‌కు చేర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాల పెంపుదలకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించాలని చెప్పారు. ప్రభుత్వ కాలేజీల్లో అత్యుత్తమ మార్కులపై ప్రచారం కల్పించాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేశ్ ఉండవల్లిలోని నివాసంలో గురువారం సమీక్ష నిర్వహించారు. నాణ్యమైన విద్యా బోధనకు ముఖ ఆధారిత హాజరు ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. ఉన్నత విద్యా సంస్థల్లో మరింత పారదర్శకత కోసం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్న ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ విషయంలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ డిగ్రీ, ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్యా సంస్థల వివరాలతో పాటు సిబ్బంది, విద్యార్థుల ముఖ ఆధారిత గుర్తింపు కోసం ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై మంత్రి ఆరా తీశారు.

## మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎమ్మిగనూరులోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలిక ఉన్నారు. కర్ణాటకలోని చిక్‌మంగళూరుకు చెందిన భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), బెల్లి (3), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ (60), లోలాక్షిగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై ఏపీ మంత్రులు భరత్, జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

## తేజస్వి ఎంపి సభ్యత్వం రద్దు చేయాలి

ఉన్నాయని, వాటిని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. అలాగే తేజస్వి లోక్‌సభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. 'తెలంగాణ డీఎన్ఏ ఉన్న ఎవరైనా తేజస్వి వ్యాఖ్యలను ఖండించాలి. ఈ విషయమై తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు స్పందించడం లేదన్నారు. తేజస్వి సూర్య ఓ తెలివిలేని వ్యక్తి( అంటూ విమర్శలు గుప్పించారు.తెలంగాణ ఏర్పాటుపై ఇంత అజ్ఞానంగా మాట్లాడతారా? రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్ట్రాన్నే అవమానిస్తారా.? తేజస్వి రాజ్యాంగాన్ని కించపరిచేలా మాట్లాడారు. పోరాటం ద్వారా ఏర్పాటైన తెలంగాణను అవమానించారు' అని పొన్నం పేర్కొన్నారు.

## మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అత్యంత సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. కనీసం తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సైతం బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండించకుండా మౌనంగా ఉండడం దారుణం అన్నారు. తమ కళ్ల ముందే తెలంగాణను అవమానిస్తున్నా అడ్డుకోలేకపోయిన వీరు, ప్రజలకు ఏ ముఖం పెట్టుకుని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్న ఎంపీల వైఖరిని తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు. తెలంగాణను కించపరిచిన తేజస్వి సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు బీజేపీ పార్టీ కూడా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని , లేకుంటే తేజస్వి సూర్య వ్యాఖ్యలే బీజేపీ అధికారిక విధానంగా భావించాల్సి వస్తుందన్నారు.

## డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

టీబీజేపీ చీఫ్ మండిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లాడుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు. కేరళ కంటే తెలంగాణ జనాభా ఎక్కువ. కేరళలో 20 ఎంపీ సీట్లు ఉంటే.. తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయి. సీఎం రేవంత్ ముందు కేరళలో సీట్లు తగ్గించమని కోరాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా జనాభా ఉన్న రాష్ట్రాల్లో తక్కువ సీట్లు ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ చేయాలని రాహుల్ గాంధీ కొత్త పార్లమెంట్ భవనంలోనే కోరారు. ఇప్పుడు 543 సీట్లలోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల జనాభా తగ్గింది.. ఉత్తరాదిన పాటించలేదని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వితండ వాదం చేస్తున్నారు. జీఎస్‌డీపీ మీద సీట్లు పెంచమనడం సరైంది కాదు. లోక్‌సభలో పెప్పర్ స్ప్రే చేయాలనే ప్లాన్‌లో కాంగ్రెస్ ఉంది. రాహుల్ గాంధీకి మించి రేవంత్ జాతీయ నాయకుడిగా ఎదుగుతున్నారు. రాహుల్ గాంధీకి స్జబెక్ట్ తెలియక మాట్లాడటం లేదా? రేవంత్‌కు స్జబెక్ట్ ఎక్కువ ఉండి మాట్లాడుతున్నారా? డీలిమిటేషన్‌ను ముందు వ్యతిరేకించింది స్టాలిన్. రేవంత్‌రెడ్డి మాత్రమే దక్షిణాది, ఉత్తరాది అని వైషమ్యాలు సృష్టిస్తున్నారు. తెలంగాణలో 50 శాతం సీట్లు పెరిగితే.. యూపీలో 50 శాతం పెరుగుతాయి. దక్షిణాదిలో సీట్లు గతంలోనే తగ్గాయి.. ఇప్పుడు తగ్గుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన సక్రమంగా జరగలేదు. మా గల్లీలో ఎవరి ఇంటికీ ఎన్యూమరేటర్ రాలేదు. ఉత్తరాదిలో కాంగ్రెస్ లేదు.. దక్షిణాదిలో కూడా పోతుంది. దక్షిణాదిలో కాంగ్రెస్ కంటే భాజపాకే ఎక్కువ ఎంపీ సీట్లు ఉన్నాయి. దేశంలో ఎప్పుడూ ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో లబ్ది పొందడానికే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల తర్వాత పెడితే యూపీ ఎన్నికలు అంటారు.. ఆ తర్వాత పెడితే తెలంగాణ ఎన్నికలు అంటారు. అందుకే వన్ నేషన్ వన్ ఎలక్షన్ వస్తే మంచిదని రామచందర్ రావు అన్నారు.

## మహిళా బిల్లు, పునర్విభజనపై మొసలి కన్నీళ్లు

రేవంత్ రెడ్డి హైబ్రీడ్ మోడల్‌పైనా విమర్శలు గుప్పించారు. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందంటూ డీఎంకే చేస్తున్న వాదనలను ఆయన 'మొసలి కన్నీళ్లు'గా అభివర్ణించారు. 'ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ ఉండాలన్నది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అన్నారు. జనాభా ప్రాతిపదికన స్థానాల కేటాయింపు జరగడం ప్రజాస్వామ్య సూత్రం' అని తేజస్వి సూర్య పేర్కొన్నారు. డీఎంకే వంటి పార్టీలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉత్తరాది-దక్షిణాది విభజనను సృష్టించాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయనే ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు. 'ప్రధాని మోదీ నాయకత్వంలో ఏ ఒక్క రాష్ట్రానికీ అన్యాయం జరగదు. మొత్తం సీట్ల సంఖ్య పెరగడం వల్ల అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం మెరుగుపడుతుందే తప్ప తగ్గదని ఆయన స్పష్టం చేశారు. కేవలం భయాందోళనలు సృష్టించడం ద్వారా మహిళా రిజర్వేషన్ల అమలును అడ్డుకోవాలని డీఎంకే ప్రయత్నిస్తోందని విమర్శించారు. గతంలో మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలతో డీఎంకే జట్టు కట్టిందని, ఇప్పుడు మహిళల కోసం మాట్లాడుతుండటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. 2029 నాటికి మహిళలకు 33 శాతం కోటాను అమలు చేయాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని అడ్డుకోవడానికి డీఎంకే కుంటి సాకులు వెతుకుతోందని మండిపడ్డారు.పునర్విభజన అనేది జనాభా గణాంకాల ప్రకారం జరిగే రాజ్యాంగబద్ధమైన పక్రియ అని, దీనిని రాజకీయ కోణంలో చూడటం సరికాదని తేజస్వి సూర్య తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. ఈ బిల్లుల ద్వారా భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో మహిళలకు సరైన గౌరవం లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇకపోతే తెలంగాణ సిఎం హైబ్రిడ్ మోడల్‌ను ఆయన ఫూలిష్ ఆర్యగుమెంట్‌గా అభివర్ణించారు. జిఎస్‌డిపి అంటూ చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ఇది రాజ్యాంగం ప్రకారం చెల్లదని అన్నారు. అలాగే తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వివాదాస్పద కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను పాకిస్తాన్ తో పోల్చారు. బ్రిటీష్ వారి కంటే చెత్తగా ఏపీని విభజించారని ఆరోపించారు. భారత్ నుంచి పాకిస్తాన్ ను విడదీసినట్లుగా ఏపీని విభజించారని అన్నారు. ఇలాంటి విధానాలతో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి హైబ్రీడ్ మోడల్ అంటూ చేస్తున్న వాదనలను తిప్పి కొట్టారు. జిఎస్‌డిపి బాగా ఉన్నప్పుడు సీట్లు పెంచితే...తగ్గితే సీట్లు తగ్గించాలా అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ విధానాలే ఇలా ఉంటాయని అన్నారు.

## దేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో సాగాలి

టోర్నమెంట్ గెలుచుకుని, మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడే అర్హత సాధించిన తొలి భారతీయ మహిళగా నిలిచారన్నారు. ఈ విజయం భారత మహిళల ప్రపంచ స్థాయి ప్రతిభను మరోసారి నిరూపించిందన్నారు. గౌరవనీయ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీ బలోపేతం చేసిన పరిపాలన, ప్రజా సేవ నుంచి నారీ శక్తి ప్రయాణం.. భారత అంతరిక్ష యాత్రల్లో రితు కరిధాల్ ప్రదర్శించిన శాస్త్రీయ నైపుణ్యం వరకు విస్తరించిందన్నారు. అలాగే ప్రపంచ బాక్సింగ్ వేదికపై ఆధిపత్యం చెలాయించి దేశ గౌరవాన్ని నిలబెట్టిన నిఖత్ జరీన్ క్రీడా నైపుణ్యం కూడా.. ఈ సాధికారత ప్రయాణం భారతదేశ రాజ్యాంగ పునాదులలో లోతుగా పాతుకుపోయిందని చెప్పారు. దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి రాజ్యాంగ వ్యవస్థాపక మాతృమూర్తులు ఈ పునాదులను తీర్చిదిద్దారన్నారు. వారి కృషి తరతరాల భారతీయ మహిళలకు న్యాయం, సమానత్వాన్ని అందించిందని పవన్ పేర్కొన్నారు. ప్రతిభకు అవకాశం లభిస్తే మహిళలు నాయకత్వం వహిస్తారని, రాణిస్తారని, దేశాలకు స్ఫూర్తినిస్తారని చరిత్ర చెబుతోందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నారీ శక్తి వందన అధినియమ్' సవరణ బిల్లు 2026ను ప్రవేశపెట్టారని తెలిపారు. శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా పరిపాలనలో వారికి న్యాయమైన స్థానం కల్పించే దిశగా ఇది చరిత్రాత్మక అడుగుగా నిలుస్తుందన్నారు. జనసేన పార్టీ మహిళా సాధికారత కోసం కేవలం మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ దృఢంగా నిలబడిందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే నిబద్ధత, సమాన అవకాశాలు, న్యాయమైన ప్రాతినిధ్యం పట్ల జనసేనకు ఉన్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు. మహిళలే సమాజానికి పునాది అని... కుటుంబాలను పోషించడం నుంచి దేశాన్ని తీర్చిదిద్దడం వరకు వారి పాత్రకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు. ఒక మహిళ ఉన్నత స్థాయికి ఎదిగితే దేశం కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది కొత్త హక్కులు ప్రసాదించడం కాదని.. మహిళలకు న్యాయబద్ధంగా చెందాల్సిన వాటిని పునరుద్ధరించడమే అని స్పష్టం చేశారు. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను, బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయన్నారు. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదంగా మిగిలిపోదని.. అది మన నాగరికతకు బలమైన శక్తిగా నిలుస్తుందన్నారు. న్యాయబద్ధమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో ముందుకు సాగాలి అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. ఈ బిల్లులపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించ నున్నట్లు సభాపతి తెలిపారు. ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతో పాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ పక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ- అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రధాని మోదీ ఈ సాయంత్రం లోక్‌సభలో ప్రసంగిస్తారు. ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. బిల్లు ఆమోదానికి మరో 68 మంది మద్దతు అవసరం. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది.

## మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు.మహిళా రిజర్వేషన్ పక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ది ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు అని మోదీ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం అని మోదీ స్పష్టం చేశారు.

## నిప్పల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

చప్పుడు వింటున్నాం. భానుడి భగభగలతో జనం మిట్ట మధ్యాహ్నం బయటకు వెళ్ళ లేక ఉన్న చోటనే ఇంట్లోనో, కార్యాలయంలోనో ఉండిపోతున్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలోఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎండ వేడిమి నుండి తట్టుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ప్రత్యేక వాతావరణం చూస్తామని ఈ కారణంగా కొన్ని కఠినమైన పరిస్థితులు ఎదురవుతా యని వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. వడగాలులు సాధారణ రోజుల కన్నా ఎక్కువ ప్రభావం చూపుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతమైన కోస్తా జిల్లాల్లో వడగాలు పలు ప్రభావం నుంచి బయటపడే ఆలోచన చేయాల్సి ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కనీసం ఐదుగురు వడగాల్పులకు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రత 45 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు అత్యధిక వేడిమి ఉంటుందనే హెచ్చరికల నేపథ్యంలో డాక్టర్లు, శాస్త్రజ్ఞులు సైతం మానవ సహిత జీవజాలాన్ని, జంతు జాలాన్ని వేడివాతావరణంలో ఎలా రక్షించుకోవాలో, సూచిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఎవరూ బయటకు వెళ్లకూడదని వాతావరణశాఖ హెచ్చరించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉక్కపోత అధికం గా ఉంటుందని, గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వల్ల వడ దెబ్బ తగిలే అవకాశం ఉంది. వేసవి ఉష్ణోగ్రతలు 35డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉన్నప్పుడు బయట ఎక్కువసేపు తిరిగే వారిలో డీహైడ్రేషన్, తలనొప్పి, తల తిరగడంవంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఎండల ధాటి 40-45 డిగ్రీలకు చేరుకుంటే, ప్రమాద స్థాయి మరింతగా పెరుగుతుంది. గడచిన పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో సగటు గరిష్టఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి. విజయవాడ, కర్నూలు, రామగుండం, భద్రాచలం వంటి కొన్ని ప్రాంతాల్లో వేసవి సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45-47డిగ్రీల వరకు కూడా నమోదవుతున్నాయి. అందువల్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను తాకినప్పటి నుంచి తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించడం మంచిది. ఎల్నినో కాస్త ముందే పలుకరించినా భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహా సముద్రం వేడెక్కుతుంది. చివరిసరిగా ఎల్నినో పరిస్థితులు 2023లో ఏర్పడ్డాయి. ఈ ఏడాదిరుతుపవనాల సమయంలో అత్యల్ప వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ చెబుతోంది. ఎల్నినో ప్రభావంతో దేశంలో నీటి వనరులకు కొరత ఏర్పడుతుంది.

## 2024లోనే ఎందుకు అమలు చేయలేదు

చెప్పవచ్చన్నారు. ప్రజల్లో ఆందోళన కలిగించేలా విపక్షాల వ్యాఖ్యలు ఉన్నాయని, జనగణన ఎందుకు చేపట్టలేదని అఖిలేశ్ ప్రశ్నిస్తున్నారు. ఆ పక్రియ ఇప్పటికే మొదలైందన్న విషయం గుర్తించాలి. ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతోంది. ఇళ్లకు ఎలాంటి జాతి ఉండదు. సమాజ్‌వాదీ పార్టీ ఇళ్లకు కూడా జాతిని ఆపాదిస్తోంది. వ్యక్తుల జనగణన జరిగిన సమయంలోనే జాతి ప్రస్తావన ఉంటుందని కేంద్ర మంత్రి కౌంటర్ ఇచ్చారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును సమాజ్‌వాదీ, ఎంఐఎం పార్టీలు వ్యతిరేకించాయి. దక్షిణాది ప్రాంతాలకు ప్రాతినిధ్యం లేకుండా ఈ బిల్లు చేస్తుందన్నారు. ఈ సవరణలు రాజ్యాంగ విరుద్ధమని, అవి శాండ్‌విచ్ బిల్లులని డీఎంకే ఆరోపించింది.మహిళా రిజర్వేషన్, రాజ్యాంగ సవరణ బిల్లులపై లోక్‌సభలో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, హోం మంత్రి అమిత్ షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. ఈ పక్రియను జనగణనతో ప్రారంభించాలని అఖిలేశ్ యాదవ్ తొలుత సూచించారు. కులగణనను కేంద్రం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌పై కేంద్రం దూకుడులో అర్థం ఏమిటని ప్రశ్నించారు. 'మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రం ఎందుకు అంత తొందర ప్రదర్శిస్తోంది. మొదటగా జనగణనతో ఈ పక్రియను స్టార్ట్ చేయాలి' అని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్‌కు తన పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. కానీ డీలిమిటేషన్ ద్వారా రిజర్వేషన్ అమలును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ వాదనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఘాటుగా స్పందించారు. 'దేశంలో ప్రస్తుతం జనగణన ప్రారంభమైంది. ఆ తరువాత కుల ఆధారిత సెన్సెస్ కూడా ఉంటుంది. ప్రస్తుతం గృహ గణన జరుగుతోంది. ఇళ్లు కులాల వారీగా ఉండవు. కుదిరితే ఇళ్లకు కూడా సమాజ్‌వాదీ పార్టీ కులాన్ని జోడిస్తుంది. కులగణనతో పాటు జనగణన జరుగుతుందని నేను సభకు హామీ ఇస్తున్నాను' అని హోం మంత్రి అమిత్ షా అన్నారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది కావాలని చేస్తున్న ప్రచారంగా తిప్పికొట్టారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా అమిత్ షా ఈ వివరాలు వెల్లడించారు. జనాభా గణన పక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , ప్రస్తుతం గృహ గణన పనులు జరుగుతున్నాయని, జనాభా గణన జరిగినప్పుడు కుల గణన కూడా చేర్చుతామని ఆయన చెప్పారు. మత ఆధారిత రిజర్వేషన్ల ఆలోచనను అమిత్ షా తిరస్కరించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని, మతం ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో అలాంటి అవకాశం లేదన్నారు. అఖిలేష్ యాదవ్ డిమాండ్లపై విమర్శలు చేస్తూ.. అఖిలేష్ యాదవ్ తన పార్టీ టికెట్లన్నీ ముస్లిం మహిళలకు ఇవ్వొచ్చని, ఆయన పార్టీకి ఎలాంటి సమస్యల ఉండదని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, డస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని, బీడీఎల్,ఆర్ సీఐ, హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఇవీ కాకుండా... ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. ఫైనాన్షియల్ టైమ్స్ ఎఫ్ డీఐ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వరుసగా ఐదుసార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును గెలుచుకుని 'గ్లోబల్ ఏరోస్పేస్ మ్యాప్'లో తెలంగాణ ఒక శక్తిమంతమైన కేంద్రంగా మారిందన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు అవసరమైన ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీజీ ఐపాస్ ద్వారా 15 నుంచి 30 రోజుల్లోగా అనుమతులు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన 'రెడీ టూ స్కిల్ వర్క్ ఫోర్స్'ను అందిస్తున్నామన్నారు. పెట్టుబడులకు మాత్రమే కాదు, సాంకేతికత, పరిశోధన, తయారీ, నైపుణ్యాభివృద్ధిలో అమెరికాకు ఒక నమ్మకమైన దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామిగా నిలిచేందుకు 'తెలంగాణ' సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, అడ్వాన్స్డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, స్పేస్ టెక్నాలజీ తదితర రంగాల్లో అమెరికా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలతో కలిసి పని చేస్తామన్నారు.

## పక్కా ప్లాన్ ప్రకారమే సమావేశాలు

న్యూఢిల్లీ,ఏప్రిల్16 : కేంద్రం ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడు తూ...చాణుక్యుడు కూడా ఇంత పక్కాగా ప్లాన్ చేసి ఉండ లేదని అన్నారు. మహిళా కోటా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదని, అయితే దీనిని అమలు చేయడానికి డీలిమిటేషన్ చేస్తుండటంపైనే తమ అభ్యంతరాలు ఉన్నాయని లోక్‌సభలో ఆమె అన్నారు. ఎన్నికల్లో పైచేయి సాధించడానికి ఇది ఒక రాజకీయ అస్త్రం అని ఆమె ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని దెబ్బతీయడానికి బీజేపీ తన పార్టీ పునాదులను బలోపేతం చేసుకుంటోందని ఆమె అన్నారు. ఇదిలా ఉంటే, చాణక్యుడిని ప్రస్తావిస్తూ ఆమె వేసిన సెటైర్లు సభలో నవ్వులు పూయించాయి. కేంద్రం హోం మంత్రి అమిత్‌షా కూడా ప్రియాంకా వ్యాఖ్యలకు నవ్వారు. మీరంతా పక్కా ప్లాన్‌తో వచ్చారు. ఈ రోజు గనుక చాణ క్యుడు బతికి ఉంటే మీ కుయుక్తికి ఆయన ఆశ్చర్యపోయి ఉండే వారని ఆమె అన్నారు. రాష్ట్ర ఎన్నికల సమయంలో హఠాత్తుగా పార్లమెంట్ ఏర్పాటు చేయడం, ఎన్నికలకు ఒక రోజు ముందే ముసాయిదా ముందుకు తేవడం, మహిళా అభ్యున్నతి కోసం మోదీ అతిపెద్ద నిర్ణయం తీసుకున్నారని మీడియాలో చర్చ జరిపించడం, ప్రతీ ఒక్కరూ ఆయనకు మద్దతు ఇచ్చేలా చేయడం, ఇలా ప్రతిపక్షాలను సందిగ్ధంలో పడేయడం అంతా ప్లాన్ అంటూ ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలుకే అమిత్ షాతో పాటు మంత్రులు కిరెన్ రిజిజునవ్వారు. అంతకముందు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని తప్పుపట్టిన ఆమె.. అందులో జవహర్‌లాల్ నెహ్రూ పేరు వినిపించకపోవడం గమనార్హం అని అన్నారు.

# సంపాదకీయం

## చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా ?

అంబేడ్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే.. పార్లమెంటులో మహిళా బిల్లు, డీలిడిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేడ్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్ధాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మంది మాత్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు, విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు. కాంగ్రెస్‌లో వారి పరివారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్ట సభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజానుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది. మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్ధతి పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ధ ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగుతాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే.. 2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకెక్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను 2029 సార్వత్రిక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తుగడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు. అలాగే కొందరి నియోజకవర్గాలు గల్లంతవుతాయి. అయితే మహిళలకు ఎప్పుడో చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాల్సి ఉంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైనది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభిప్రాయం ఉన్నా, డీ లిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని సభలో సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. అయితే అలా చేయకుంటే ఇప్పుడున్న సీట్లతోనే మహిళలకు సీట్లు సర్దుబాటు చేయడానికి ఏ రాజకీయ పార్టీ సిద్ధంగా లేదు. ఇదంతా ఒక ఎత్తయితే చట్టసభలో సభ్యుల పదవీకాలాన్ని నిర్దేశించాలి. ఎన్ని పర్యాయాలు ఎంపిలుగా ఉండాలో, ఎమ్మెల్యేలుగా ఉండాలో నిర్ణయించాలి. కొందరే నిరంతరాయంగా చట్టసభలకు పరిమితం అయ్యే విధానం పోవాలి. ఇది జరిగితే తప్ప భారతప్రజాస్వామ్యానికి అర్థం లేదు.

## అస్సాం సీఎం హిమంత బిశ్వాస్ శర్మపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### హిమంత బిశ్వశర్మను మళ్లీ సీఎం చెయ్యొద్దు: పిడమర్తి రవి




హైదరాబాద్ ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై వివక్షపూరిత, అనుచిత వ్యాఖ్యలు చేసిన అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వాస్ శర్మపై తక్షణమే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఈ రోజు నారాయణగూడ పోలీస్ స్టేషన్ లో అస్సాం సీఎం పై ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం అస్సాం సీఎం హిమంత బిశ్వాస్ శర్మ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారిని ఉద్దేశించి కులవివక్షకు దారితీసే విధంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం అన్యాయమని రవి అన్నారు. ఖర్గేను “పిచ్చివాడు”, “పాతాళ లోకం నుంచి వచ్చినవాడు” అంటూ ఎద్దేవా చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలా కులాలు, మతాల పేరుతో వివక్షను రెచ్చగొట్టి, ఆ పునాదులపై విద్వేష రాజకీయాలు నడపడం కొందరికి అలవాటైందని ఆయన విమర్శించారు. ఇది కేవలం ఒక నాయకుడిపై చేసిన విమర్శ మాత్రమే కాకుండా, ఒక సమాజాన్ని అవమానించే చర్యగా భావించాలన్నారు. కులాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లాభాలు పొందాలనే ప్రయత్నం చేసే హిమంత బిశ్వాస్ శర్మలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఏఐసీసీ అధ్యక్షులు,ప్రతిపక్ష నేతపై చేసిన అవమానకర వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, యావత్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రవి డిమాండ్ చేశారు. అంతేకాకుండా, హిమంత బిశ్వాస్ శర్మపై అన్ని దళిత సంఘాలు, ప్రజా సంఘాలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయాలని పిడమర్తి రవి పిలుపునిచ్చారు.

## మహిళలు అభ్యున్నతికి కృషి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, ఏప్రిల్ 16, (విజన్ ఆంధ): మహిళలు అభ్యున్నతికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ మహిళలకు స్వయం శిక్షణ ఉపాధి కొరకు మహిళ సంఘాలను ఆర్థికంగా ప్రోత్సహించడానికి ఇటీవల ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రూ 1,50,000, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ 1,00,000 రూపాయలు మొత్తం రూ 2,50,000 ఆర్థిక సహాయాన్ని మహిళా సమైక్య గ్రూప్ సభ్యులకు అందజేశారు. దీంతో గ్రూప్ సభ్యులు రూ 2,50,000లు విలువ చేసే విస్తారాకులు తయారు చేసే యంత్రం, కుట్టు మిషన్లు 5, కుర్చీలు 50, కటింగ్ టేబుల్ కొనుగోలు చేశారు. ఈ నూతన యంత్రాలను బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను ఎంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మహిళలు సంక్షేమానికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్ పటేల్ నగర్ సమైక్య లీడర్స్ ప్రేమలత, లలిత, శారద, తార, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పరశు రాం రెడ్డి,వెంకన్న, శ్రీనివాస్ గౌడ్,లక్ష్మణ్ రావు, సతీష్, శ్రీకాంత్, ఇస్మాయిల్, ఉపేందర్,బాబురావు, జనార్ధన్, నవీన్, శ్రీకాంత్ యాదవ్, ఎల్లేష్,జగ్ మహేష్,గఫర్,మహిళ సమైక్య సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

### తాగునీటి సమస్యలపై పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర): జూలూరుపాడు మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, అనంతరం కరివారిగూడెం గ్రామంలో తాగునీటి పరిస్థితిని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాయిశ్చర్ మిషన్, తూకం యంత్రాలు, గ్రేడింగ్ యంత్రాలు తదితర సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, కొనుగోలు ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం కొనుగోలు వివరాలు, ప్రస్తుత సీజన్ అంచనాలు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగుల నిల్వలపై సమాచారం సేకరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. చెల్లింపులు ఆలస్యం కాకుండా తక్షణమే బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని, పారదర్శకత పాటించాలని ఆదేశించారు. అనంతరం కరివారిగూడెం గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ను పరిశీలించిన కలెక్టర్, తాగునీటి సరఫరాలో ఉన్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయంగా బోర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. వేసవి కాలం మొత్తం తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ, మిషన్ భగీరథ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూలూరుపాడు రైతు వేదికలో మండల స్థాయి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతం ఆలపించగా, అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. సభలో వివిధ శాఖల అధికారులు రహదారి భద్రత “అరైవ్ అలైవ్”, వ్యవసాయం, విద్య, వైద్యం, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళా సంఘాల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం సర్పంచులు తమ గ్రామాల్లోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామస్థాయి సమస్యల పరిష్కారం వేగవంతమవుతోందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థంగా పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తు బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని కచ్చితంగా అమలు చేయాలని, డ్రాప్‌అవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్చాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వేసవి దృష్ట్యా చలివేంద్రాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి సర్పంచులు, వార్డు సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి గ్రామపంచాయతీని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రహదారి భద్రతపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతారం గ్రామంలో ఫ్లోరైడ్ సమస్యపై స్పందించిన కలెక్టర్, మిషన్ భగీరథ ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా కల్పించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

### ఎర్రవల్లి మండల స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలతో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఎర్రవల్లి మండల కేంద్రం లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 10 ముఖ్యాంశాలను అజెండాగా తీసుకొని 99 రోజులపాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగిందని, గ్రామసభలు కూడా పూర్తి చేశామన్నారు. మండల స్థాయి సమావేశాల అనంతరం నియోజకవర్గ స్థాయిలోనూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హెచ్ పివి వ్యాక్సిన్ తో సర్వైకల్ క్యాన్సర్ ను నివారించవచ్చని 14 ఏళ్ల అమ్మాయిల అందరికీ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు రాని వారికి తర్వాత విడతలో మంజూరు చేయడం జరుగుతుం దన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పోషణ్ పక్వాడలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల చిన్నారులు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నందున వినియోగించుకోవాలన్నారు. సర్పంచులు తమ పరిధిలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తుంటే అక్కడి పని తీరు మెరుగుపడుతుందన్నారు. రేషన్ కార్డులు లేని అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని, తొందరగానే ఇవ్వడం జరుగుతుందని నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. రైతులు ఆయిల్ పామ్ పంటలు సాగు వేస్తే లాభసాటిగా ఉంటుందని, యూరియా వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రైతు బీమా తో పాటు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం అరైవ్, అలైవ్ వారోత్సవాల్లో రహదారి భద్రతపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాహనదారులు కూడా నిబంధనలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నం దున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలువురు గర్భిణీలకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య, సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు ఎర్రవల్లి మండల వివిధ శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు తమ ప్రాంత సమస్యలను గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎర్రవల్లి మండల ప్రత్యేక అధికారి సుషిత, తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో మహేష్, సర్పంచ్ అనిత, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు అవగాహన

### టూ టౌన్ సీఐ డి. ప్రతాప్ తనిఖీలు





కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యాచరణలో “అరైవ్ అలైవ్” కార్యక్రమానికి విశేష ప్రాధాన్యం ఇస్తూ, బుధవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్లకు విస్తృత స్థాయిలో రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని టూ టౌన్ సీఐ డి. ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొని ట్రాఫిక్ నియమాలపై వివరణాత్మకంగా అవగాహన పొందారు. ఈ సందర్భంగా సీఐ డి. ప్రతాప్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ లో డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రయాణికుల భద్రతను ప్రధానంగా భావిస్తూ, ప్రతి డ్రైవర్ బాధ్యతతో వాహనం నడపాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. మితిమీరిన వేగంతో వాహనం నడపకూడదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వినియోగం చేయకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించాలని సూచించారు. అదేవిధంగా ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించడం, అధిక చార్జీలు వసూలు చేయకుండా నిబంధనలకు లోబడి సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం సీఐ ఆధ్వర్యం లో ఆటో డ్రైవర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు వంటి పత్రాలను పరిశీలించారు. అలాగే యూని ఫామ్ ధరించడం తప్పనిసరి అని తెలియజేస్తూ, యూనిఫామ్ లేకుండా సేవలు అందించకూడదని ఆదేశించారు. చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, పత్రాలు లేనివాహనాలను రోడ్లపై నడపడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం అందరి బాధ్యత అని, ముఖ్యంగా డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ చర్యలకు సహకరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు. “అరైవ్ అలైవ్” కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యమని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు.

## బాధితులకు భరోసా కేంద్రాలు కొండంత అండ

**కేంద్ర పనితీరును అడిగి తెలుసుకున్న అడిషనల్ డీజీపీ చారు సిన్హా**

**నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని ఆదేశం**

**కరీంనగర్ భరోసా కేంద్రం తనిఖీ**



ఎకరీంనగర్, (విజన్ ఆంధ్ర బ్యూరో)ఏప్రిల్ 16:లైంగిక వేధింపులకు గురైన మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణంలో చేయూతను అందించి, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు ‘భరోసా‘ కేంద్రాలు కొండంత అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర అడిషనల్ డీజీపీ (సీఐడీ & ఏసీబీ) చారు సిన్హా పేర్కొన్నారు. గురువారం నాడు కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కొత్తపల్లిలో ఉన్న ‘భరోసా‘ కేంద్రాన్ని ఆమె సందర్శించి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలను తనిఖీ చేశారు.ఎరికార్డుల పరిశీలన – సిబ్బందికి సూచనలు:ఎకేంద్రంలోని ప్రతి విభాగాన్ని సందర్శించిన అడిషనల్ డీజీపీ, సిబ్బందితో మాట్లాడి పనితీరును సమీక్షించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు తక్షణ న్యాయ సహాయం, కౌన్సిలింగ్ అందించడంలో ఏమాత్రం జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. శిక్షల శాతం పెరగాలి: ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.“తెలంగాణ పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి సత్ఫలితాలను ఇస్తున్నాయి. లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పక్కాగా ఆధారాలను సేకరించాలి. బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి“ అని అధికారులను ఆదేశించారు. 2024 డిసెంబర్లో ప్రారంభమైన ఈ కేంద్రం, బాధితులకు పోలీస్ స్టేషన్లు మరియు ఆసుపత్రులకు తిరిగే ఇబ్బంది లేకుండా ఒకే చోట అన్ని సేవలు అందించడం అభినందనీయమన్నారు. తనిఖీ అనంతరం భరోసా కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకటస్వామి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పుల్లయ్య, ఎస్సై అనూష, భరోసా కేంద్రం సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## సిబిఎస్ ఫలితాల్లో సెయింట్ పీటర్స్ విద్యార్థుల విజయకేతనం



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ( విజన్ ఆంధ్ర ): సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ సిబియస్సి బోర్డు వారు ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినది. తెలుగు, ఇంగ్లీష్, ఏఐ , సైన్స్, సాంఘిక శాస్త్రములలో 100/100 మార్కులను పొంది పాఠశాలకు ఘనతను సాధించి పెట్టినారు .486/500 మార్కులు సాధించి ఆహారాజుద్దీన్ ప్రథమ స్థానంలోను 481/500సాధించి ఉదయ్ పాల్ రెడ్డి ద్వితీయ స్థానంలోను, విద్యార్థి 460/500, సాహిత్ 458/500 ప్రీతికారెడ్డి 456/500, ఎ కృష్ణా 455/500 విజయం సాధించారు. ఈ సందర్భమును పురస్కరించుకొని పాఠశాల ప్రినిపాల్ డా. మతాస్ రెడ్డి , డైరెక్టర్ సునితారెడ్డి విద్యార్థులను, తల్లిదండ్రులను ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించి యున్నారు.

## ఈ నెల 18న జాబ్ మేళా నిర్వహణ జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

ఖమ్మం, ఏప్రిల్ -16 ( విజన్ ఆంధ్ర ) : ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 18న (శనివారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం మోడల్ కెరీర్ సెంటర్ ( ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి, ఖమ్మం) నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాంచ్ మేనేజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకి డిగ్రీ అర్హత గల వారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 20 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాల్లో ఉంటాయని, ఆసక్తి, అర్హత గల 20 నుండి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్ఆర్ నవీన్ కుమార్ సెల్ నెంబర్ 9848182135 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మలబార్ లో 'ఆర్టిస్ట్రీ స్టోర్'ను ఆవిష్కరించిన కరీనా కపూర్




హైదరాబాద్, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) : నగరంలో మలబార్ గోల్డ్, డైమండ్స్ వద్ద తన 'ఆర్టిస్ట్రీ స్టోర్'ను బాలివుడ్ నటి కరీనా కపూర్ ఖాన్ చేతులమీదుగా ఆవిష్కరించినట్లు మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి. అహమ్మద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రత్యేకమైన క్యూరేటెడ్ లగ్జరీ జ్యువెలరీ డెస్టినేషన్ గా ఈ స్టోర్ ను నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ ప్రారంభం ద్వారా వ్యక్తిగత అనుభవం, నైపుణ్యం, ప్రత్యేకత, కన్సల్టేషన్ ఆధారిత సేవలను సమన్వయ పరుస్తూ రిటైల్లో కొత్త దిశగా అడుగు వేసినట్లు తెలిపారు. జ్యువెలరీ రిటైల్లో మరింత క్యూరేటెడ్, రిలేషన్షిప్ ఆధారిత విధానానికి తాము మారుతున్నట్లు తెలిపారు. నాణ్యత, పారదర్శకత, దీర్ఘకాలిక విలువల పట్ల తమ నిబద్ధతను ఇది మరింత బలోపేతం చేస్తుదన్నారు. కరీనా కపూర్ ఖాన్ మాట్లాడుతూ జ్యువెలరీ అనేది ఇప్పుడు చాలా వ్యక్తిగతమైనదని, అది వ్యక్తిత్వం, జీవిత ఘట్టాలు, వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మలబార్ గోల్డ్, డైమండ్స్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆశర్ ఓ, రిటైల్ హెడ్(రెస్ట్ ఆఫ్ ఇండియా) సిరాజ్ పి.కె. హైదరాబాద్ జోనల్ హెడ్ మహమ్మద్ షరీఫ్ కె. ఇతర ప్రముఖులు హాజరైనట్లు తెలిపారు.

## ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### -జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 16 ( విజన్ ఆంధ్ర ) : ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ అన్నారు. శ్రీ విజయ బయో ఫెర్టిలైజర్స్ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం, ఐటిఐ క్యాంపస్ వికా రాబాద్ నందు ఏప్రిల్ 18 శనివారం ఉదయం 10:30 గంటలకు " జాబ్ మేళా " నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీ విజయ బయో ఫెర్టిలైజర్స్ లో సుమారు 100 సేల్స్ రెప్రెసెంటేటివ్ పోస్టులు ఉన్నాయని వీటికి కనీస వయస్సు 18 సంవత్సరాలు నిండిన అబ్బాయిలు, అమ్మాయిలు అందరు అర్హులని ఆయన తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి అంతకంటే ఎక్కువ, విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు వికారాబాద్ జిల్లాలో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదిం చవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## నిధులు కాజేసే ప్రయత్నంపై.. ఏఈకి ఫిర్యాదు

శాలిగౌరారం, ఏప్రిల్ 16, (విజన్ ఆంధ్ర) మండలంలోని అంబారిపేట నుండి చిత్తలూరు లింక్ రోడ్డు (మట్టి రోడ్డు) మరమ్మత్తుల కొరకు ఉపాధి హామీ నిధుల నుండి 10 లక్షలు మంజూరయ్యాయి.సదరు గుత్తేదార్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్డుపనులను చేయకుండా అరకొర పనులు చేసి నిధులను కాజేసే ప్రయత్నం చేస్తున్నారని,నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు పనులు చేసిన సదరు గుత్తేదారుపై గ్రామ ప్రజలు పంచాయతీరాజ్ ఏఈకి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో తోట వినోద్ కుమార్, సిహెచ్ పరమేష్, ఎస్ వెంకన్న ,ఎన్ గట్టయ్య, వి శ్రీనివాస్ ,సిహెచ్ మల్లయ్య, ఎం నరసింహ, కె ఎల్లయ్య పాల్గొన్నారు.

# చర్ల అడవుల్లో 'జామాయిల్' కలప మాయం

**ఆంధ్ర ప్రాంతంలో అమ్మకం**

**ఫారెస్ట్ అధికారుల అండతోనే అక్రమ దందా?**

**మరో ప్లాంటేషన్ పై కన్ను**

**అటవీశాఖ ఉన్నతాధికారుల చర్యలేవి... ?**




చర్ల, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో అడవిని కాపాడాల్సిన వారు కంచే చేను మేసిన చందంగా మారింది చర్ల మండలం ఫారెస్ట్ అధికారుల తీరు, ఉంజుపల్లి ,వెంకట చెరువు సమీపంలోని ప్రభుత్వ జామాయిల్ ప్లాంటేషన్లో లక్షలాది రూపాయల విలువైన కలప మాయమవ్వడం ఇప్పుడు స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది, రాత్రికి రాత్రే ప్లాంటేషన్ను నరికేసి, యథేచ్ఛగా రాజమండ్రికి తరలిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక భారీ అవినీతి కోణం దాగి ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి,

అసలేం జరిగింది?

వెంకట చెరువు పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఫారెస్ట్ ప్లాంటేషన్లో ఏపుగా పెరిగిన జామాయిల్ చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా నరికివేశారు. అక్రమ రవాణా వెనుక పదవి శాఖ అధికారుల హస్తం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది నరికిన కలపను లారీల్లో ట్రాక్టర్లలో నింపి గుట్టుచప్పుడు కాకుండా రాజమండ్రిలోని పేపర్ మిల్లులకు మరియు కలప మార్కెట్కు తరలించారు, ఈ అక్రమ రవాణా జరిగిన కలప విలువ మార్కెట్లో లక్షలాది రూపాయలు ఉంటుందని అంచనా, ఇటువంటి అక్రమ కలప రవాణా గతంలో ఇంకెన్ని జరిగి ఉంటాయో అని సమీప గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు,

**అధికారుల పాత్ర కీలకం :** ఇంత భారీ స్థాయిలో కలప తరలిపోతున్నా, చెక్పోస్టులు దాటుతున్నా ఫారెస్ట్ అధికారులు స్పందించకపోవడం చూస్తుంటే, వారి హస్తం లేకుండా ఇది సాధ్యం కాదని స్పష్టమవుతోంది.ఏమరో ప్లాంటేషన్పై కన్ను వేసినట్లు సమాచారం , అటవీశాఖ అధికారులే ఇటువంటి అక్రమాలకు పాల్పడుతుంటే అటవీ రక్షణ చట్టం ఏమైపోతుందని గిరిజన ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**అధికారుల మౌనం వెనుక మర్మమేంటి? :** ఒక ప్లాంటేషన్ ఖాళీ అయిపోగానే, అక్రమార్కుల కన్ను ఇప్పుడు మరో ప్లాంటేషన్పై పడింది. ఇప్పటికే అక్కడ కూడా చెట్లను నరికేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. తమ కళ్లముందే అడవి సంపద దోపిడీకి గురవుతుంటే అధికారులు ఏమీ ఎరగనట్టు నటించడం వెనుక ఉన్న మతలబు ఏమిటి అని స్థానిక గిరిజనులు మరియు పర్యావరణ ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు,


**తక్షణ మే విచారణ చేపట్టించేర్యాలు తీసుకోవాలి :** వెంకట చెరువు ప్లాంటేషన్లో జరిగిన అక్రమ కోతపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలి. అధికారులపై చర్యలు తీసుకోవాలి కలప స్మగ్లర్లతో చేతులు కలిపిన స్థానిక ఫారెస్ట్ సిబ్బందిని మరియు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని మిగిలి ఉన్న ప్లాంటేషన్లను కాపాడేందుకు సాయుధ నిఘా ఏర్పాటు చేయాలని, అక్రమంగా తరలించిన కలపను రికవరీ చేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏజెన్సీలోని గిరిజన మరియు గిరిజన ఇతర ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆస్తిని కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి, వ్యక్తిగత లాభం కోసం అడవులను అమ్ముకుంటున్న అధికారులపై జిల్లా కలెక్టర్ మరియు అటవీశాఖ ఉన్నతాధికారులు ఉక్కుపాదం మోపాలి, లేనిపక్షంలో చర్ల అడవులు కాగితాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉందని విశ్లేషకులు విమర్శిస్తున్నారు,

## ధాన్యం సేకరణ ప్రక్రియలో వేసవి దృష్ట్యా రక్షణ చర్యలు జిల్లా కలెక్టర్ కె.హరిత



అసిఫాబాద్ ఏప్రిల్ -16 ( విజన్ ఆంధ్ర ) : ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్ర వడగాలులు, ఉష్ణోగ్రతల దృష్ట్యా వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు, సేకరణ పనులను నిర్వహించే సిబ్బంది రక్షించడానికి నిర్దిష్ట చర్యలను తప్పక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, మంచిర్యాల, గద్వాల్, నారాయణపేట, వనపర్తి, నాగర్కర్నూల్ వంటి జిల్లాలలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం అత్యవసర హెచ్చరికను జారీ చేసిందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు నీడ కల్పించేందుకు తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులు, హమాలీలకు వడదెబ్బ తగలకుండా నివారించడానికి చల్లటి తాగునీరు, మజ్జిగ, ఓ.ఆర్.ఎస్. అందించే "చలివేంద్రాలను" ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎండ తీవ్రతతో వడదెబ్బకు గురి కాకుండా రైతులు తమ ధాన్యాన్ని ఉదయం 11 గంటల లోపు / సాయంత్రం 4 గంటల తర్వాత తీసుకువచ్చేలా ప్రోత్సహించాలని, మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల మధ్య కాలంలో ధాన్యం దించడం, తూకం వేయడం వంటి శారీరక శ్రమతో కూడిన బహిరంగ పనులను పరిమితం చేయాలని, రైతులు ఎండలో వేచి ఉండే సమయాన్ని తగ్గించడానికి, ఖచ్చితమైన టోకెన్ / అపాయింట్మెంట్ విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ఐస్ ప్యాక్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక థర్మామీటర్లు కలిగిన ప్రథమ చికిత్స కిట్లు తప్పక అందుబాటులో ఉండాలని తెలిపారు. సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం / 108 అంబులెన్స్ సేవకు సంబంధించిన సంప్రదింపు వివరాలను అందరికీ స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలను గుర్తించేలా అధికారులు, పర్యవేక్షకులకు తగిన శిక్షణ ఇవ్వాలని, కళ్లు తిరగడం / వికారం కలగడం, గుండె వేగంగా కొట్టుకోవడం, గందరగోళం / తీవ్రమైన అలసట లక్షణాల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. వడదెబ్బకు గురైన వారిని ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు దాహం వేయకపోయినా తరచుగా నీరు త్రాగాలని, టీ / కాఫీకి దూరంగా ఉండాలని, తలను కప్పుకోవడానికి గొడుగులు, టోపీలు / దూది తువ్వాళ్లను వినియోగించాలని, లేత రంగు, వదులుగా ఉండే దుస్తులను ధరించాలని తెలిపారు. ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవడానికి మజ్జిగ, నిమ్మరసం వంటి వాటిని వెంట తీసుకువెళ్లాలని తెలిపారు. రైతులు ఎద్దుల బండ్లపై వస్తుంటారని ఈ క్రమంలో జంతువుల కోసం ప్రత్యేక నీడ ఉన్న ప్రదేశాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలని, పశువులలో వేడి ఒత్తిడిని నివారించడానికి, వాటి తొట్టెలలో తాజా, చల్లని నీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొన్ని ప్రదేశాలలో తీవ్రమైన వేడి కారణంగా, అకస్మాత్తుగా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని, ఈ సందర్భంలో వరి తడవకుండా నివారించడానికి టార్పాలిన్లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన మరి దాన్యం కొనుగోలు ప్రక్రియను ఇలాంటి అవాంతరాలు, అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ : కలెక్టర్ అంకిత్ పరిశీలన



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పరీక్షా విభాగాలను సందర్శించిన కలెక్టర్, పరీక్షల విధానం, పరికరాల వినియోగం, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను పరిశీలించారు. డ్రైవర్లకు దూర, సమీప దృష్టి పరీక్షలతో పాటు అవసరాన్ని బట్టి కంటి ఒత్తిడి, ఇతర కంటి సమస్యలను గుర్తిస్తున్నారు. పరీక్షల్లో చూపు మందగించడం, మసకగా కనిపించడం వంటి సమస్యలను గుర్తించి, వైద్యులు తగిన సూచనలు అందిస్తున్నారు. దృష్టి లోపం ఉన్న వారికి తక్షణమే కళ్లద్దాలు అందజేసి, అవసరమైన చికిత్సకు మార్గనిర్దేశం చేస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, డ్రైవర్లకు కంటి పరీక్షలు అత్యంత ముఖ్యమని, చిన్న దృష్టి లోపం కూడా రహదారి ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు. డ్రైవర్లు నిర్దిష్ట కాల వ్యవధిలో కంటి పరీక్షలు చేయించుకోవాలని, రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, కంటి సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స పొందాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధ రామ్మోహన్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

**నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ డిఫెన్స్ డ్రైవింగ్ చేస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు.**



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) :99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన 'ూతీతీఱజవ-ూశ్రీఱజవ' కార్యక్రమం గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ గార్డెన్ లో గురువారం ఆటో, టాక్సీ, టిప్పర్, ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ డ్రైవర్లకు నిర్వహిస్తున్న కంటి పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా వయస్సు పెరుగుతున్న కొద్దీ కంటి చూపు మందగించడం, కలర్ బ్లైండ్ వంటి సమస్యలు రావచ్చని, అందువల్ల డ్రైవర్లు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలు సరిగా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గతంలో కంటి పరీక్షలు చేసుకున్న కొంతమందికి కళ్లద్దాలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం కంటి వైద్య పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడంతో పాటు తగిన చికిత్సలు కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు. డ్రైవర్లు తప్పనిసరిగా డిఫెన్స్ డ్రైవింగ్ పాటించాలని, వేగ పరిమితులను మించకుండా వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను పాటించాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదు, కారులో సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని పేర్కొన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదు, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. అలాగే వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, ప్యూసీ, రిజిస్ట్రేషన్ పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు.ఈ శిబిరం ద్వారా 100 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్డీవో రామ్ చందర్, డీఎంహెచ్ఓ జయ చంద్ర మోహన్, ఆర్టీఓ మేఘా గాంధీ, ఆర్టీఓ మెంబర్ పోశాల్ రాజేష్, సీఐ శివశంకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హరి నారాయణ బట్టడ్, కంటి వైద్య నిపుణులు డాక్టర్లు సునీల్, మల్లిక, సాయి ఆదిత్య, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజు, ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య, సిబ్బంది , డ్రైవర్లు పాల్గొన్నారు.

## యువత బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలి

### -సీపీ డా.ఎం.రమేష్, డీసీపీ జే.రంజన్ రతన్ కుమార్ సూచన



హైదరాబాద్, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) : విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపు, డ్రగ్ల దుష్ప్రభావాలపై జాగ్రత్తలు కల్పించేందుకు కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్లో అవగాహన వర్క్షాప్ నిర్వహించారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్, ట్రాన్స్పోర్ట్ శాఖ అధికారులు పాల్గొని విద్యార్థులతో మమేకమై సురక్షిత రోడ్డు వినియోగంపై సూచనలు అందించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్ మాట్లాడుతూ ప్రాణాల విలువను గుర్తించి రోడ్లపై బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే భావోద్వేగ, సామాజిక ప్రభావాలను వివరించారు. కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ డీన్ డా.ఆనంద్ బెతపూడి, కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్.కొనేరూ లక్ష్మణ్ హవీష్ లు మాట్లాడుతూ ఏప్రిల్ 13 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ వర్క్షాప్ లో విద్యార్థుల్లో రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై మరింత అవగాహన పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్టీఏ కొండాపూర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నవీన్, ట్రాఫిక్ ఎస్హెచ్ఓ శ్రీధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

### -కంటి చూపు పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయరాదు

### -జిల్లా రవాణా శాఖ అధికారి పి. వెంకట్ రెడ్డి



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 16 ( విజన్ ఆంధ్ర ) : కళ్ళు బాగుంటేనే మనం ప్రపంచాన్ని చూడగలమని చూడగలమని జిల్లా రవాణా శాఖ అధికారి పి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా రవాణా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి పి. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోనీ 4 నియోజక వర్గాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది.వికారాబాద్ డిపోలో జరిగిన వైద్య శిబిరానికి ఆర్టీవో వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఆర్టిఓ మాట్లాడుతూ నయనం ప్రధానం అంటారు. కన్ను బాగుంటేనే మనం ఈ ప్రపంచాన్ని చూడగలం . డ్రైవింగ్ అనేది ఒక కళ , మన డ్రైవింగ్ వల్ల ఎదుటివారికి గాని మనకు గాని ఏలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం ముఖ్యం. కంటి చూపు పట్ల ఎవరూ నిర్లక్ష్యం వాయించకుండా రోడ్డుపై నడిపే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమనిబంధనలను పాటిస్తూ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రయాణికులను వారి గమ్యానికి చేర్చాలన్నారు. జిల్లా మొత్తంలో తాండూరు, కోడంగల్,పరిగి లో చేపట్టిన వైద్య శిబిరానికి 300 పై చిలుకు హెవీ వెహికల్స్ లారీ డ్రైవర్లు, స్కూల్ బస్సు డ్రైవర్లు, పాల్గొన్నారు.వికారాబాద్ పరిగి ఎంవిఐలు సురేందర్ రెడ్డి, వీరేందర్ నాయక్ ఏఎంవిఐలు కిషోర్ వరుణ్ కుమార్ రవాణా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆర్టీసీ బస్సు డ్రైవర్లు,లారీ స్కూల్ బస్సు డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేశారు.

## జీడికల్ దేవస్థాన చైర్మన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దళితరత్న మారపాక మనోహర్



లింగాల గణపురం ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కళ్లెం గ్రామంలో జీడికల్ దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దళితరత్న మారపాక మనోహర్ , అదేవిధంగా నూతన పాలకవర్గ వార్డు సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**పసుపు రైతులకు మేలు చేకూర్చడమే ధ్యేయంగా పని చేస్తున్నామని వెల్లడి**
**అట్టహాసంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక మండల సభలు**



నిజామాబాద్, ఏప్రిల్ 16 :( విజన్ ఆంధ్ర ) అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ కార్యక్రమాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం సిరికొండలోని ఎ.జీ.దాస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మండల సభలో కలెక్టర్ పాల్గొన్నారు. జయ జయహే తెలంగాణ రాష్ట్ర గేయంతో సభకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల వివరాలను ఒక్కో పథకం వారీగా అధికారులు వెల్లడించడం ద్వారా పథకాల అమలులో పారదర్శకతను చాటారు. రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహ జ్యోతి, చేయూత పథకం, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ తదితర వాటి ద్వారా లబ్ది పొందిన వారి వివరాలు చదివి వినిపించారు. పలువురు లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల చేకూరిన ప్రయోజనాల గురించి సభలో తమ అభిప్రాయాలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మునుముందు అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రగతి, సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వం రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500/-కి గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, చేయూత పథకం కింద పెన్షన్ లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతోందని అన్నారు. ఇంకనూ అర్హులైన వారు మిగిలి ఉంటే, ఆయా పథకాల ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందని భరోసా కల్పించారు. తొలివిడత ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు తుది దశకు చేరాయని, త్వరలోనే ప్రభుత్వం రెండవ విడత కింద లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయనుందని అన్నారు. గుడిసెలు లేని తెలంగాణగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా గుడిసెలలో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరీలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేయనుందని అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న యంత్రలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ పథకం కింద కల్టివేటర్లు, రోటవేటర్లు వంటి వ్యవసాయ యంత్ర పరికరాలను ప్రభుత్వం సబ్సిడీపై సమకూరుస్తోందని అన్నారు. రైతులకు లాభదాయకంగా ఉండేలా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్.పీ.ఓ)లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహారాష్ట్రలోని బారామతి ప్రాంత రైతులు ఎఫ్.పీ.ఓలను ఏర్పాటు చేసుకుని, నూతన విధానాలలో పంటలను సాగు చేయడం ద్వారా ఆర్థికంగా ఎంతో వృద్ధి సాధించారని అన్నారు. జిల్లా రైతాంగం కూడా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తూ సేద్యపు రంగంలో ప్రగతి సాధించాలని, ఈ దిశగా ప్రభుత్వం రైతు వేదికల ద్వారా అమలు చేస్తున్న రైతు నేస్తం కార్యక్రమాలలో పాల్గొని పంటల సాగు విషయమై సలహాలు, సూచనలు పొందాలని కలెక్టర్ సూచించారు.

పసుపు రైతులకు మేలు చేకూర్చడమే ధ్యేయం

కాగా, పసుపు రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, వారికి మేలు చేకూర్చడమే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు భరోసా కల్పించారు. రైతులకు గిట్టుబాటు ధర లభించాలనే ఉద్దేశ్యంతో స్థానిక మార్కెట్ యార్డులో పసుపు అమ్మకాలలో బహిరంగ వేలం విధానాన్ని అమలు చేయడం జరిగిందని అన్నారు. పసుపు పంట క్వింటాలుకు సగటున రూ. 16,000 ధర లభిస్తోందని తెలిపారు. రైతులు ఎలాంటి అపోహలకు గురి కాకూడదని, వారి ప్రయోజనాలకు విఘాతం కలుగకుండా చూస్తామని కలెక్టర్ సూచించారు.

ఇదిలాఉండగా, సభలో పాల్గొన్న రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మండలంలో నెలకొని ఉన్న పలు సమస్యలను ప్రస్తావించగా, వాటి పరిష్కారం విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సభలో మండల ప్రత్యేక అధికారి నాగూరావు, ఎంపీడీఓ మనోహర్, తహసీల్దార్ రవీందర్ రావు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# నో హెల్మెట్.... నో ఎంట్రీ

**మంచిర్యాల డీసీపీ భాస్కర్**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16,(విజన్ ఆంధ్ర)రోడ్డు భద్రతపై, హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం లో భాగంగా మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో 'నో హెల్మెట్ - నో ఎంట్రీ' కార్యక్రమం ను మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ నిర్వహించారు.గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఈ కార్యక్రమాన్ని అమలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. డీసీపీ కార్యాలయానికి, మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో పనిచేసే సిబ్బంది హెల్మెట్ లేకుండా వస్తే ఆవరణలోకి అనుమతించబడరని స్పష్టం చేశారు. హెల్మెట్ వినియోగం కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా, వ్యక్తిగత భద్రతకు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ వినియోగంపై కఠిన నియంత్రణలు అమలు చేస్తూ, ప్రజల్లో రోడ్డు భద్రతపై బాధ్యతాయుత దృక్పథం పెంపొందించడం లక్ష్యంగా పోలీస్ శాఖ చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని అధికారులకు పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న మహమ్మద్ ముస్తఫా రామవరంకు గౌరవం




కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫా ప్రతిష్టాత్మక జాతీయ అవార్డును అందుకున్నారు. భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ గుర్తింపు పొందిన 'మనం ఫౌండేషన్' ఆధ్వర్యంలో ప్రదానం చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అభ్యుదయ రత్న 2026 అవార్డు ఆయనకు దక్కింది. హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలో త్యాగరాయగాన సభలో బుధవారం రాత్రి జరిగిన ఈ వేడుక ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనం ఫౌండేషన్ ఫౌండర్, నేషనల్ చైర్మన్ డా. కె. చక్రవర్తి, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, న్యూమరాలజిస్ట్ దివంగ శర్మ, రిటైర్డ్ జడ్జి బూర్గుల మధుసూదన్, రిటైర్డ్ ఐఏఎస్ బి. లక్ష్మీకాంతం, రిటైర్డ్ ఎస్పీ ఎస్.ఎం. రత్న, అష్టావధాని సురభి శంకర శర్మ, రిటైర్డ్ డీఎస్పీ డాక్టర్ జి. సుబ్బారావు తదితరులు హాజరై ముస్తఫాకు అవార్డును అందజేశారు. రామవరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధిని దేశాభివృద్ధిగా భావిస్తూ, కరపత్రాలు, కవితల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నందుకు గాను ముస్తఫా ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజల సమస్యలపై చురుకైన పాత్ర ప్రశంసలు అందుకుంటున్నాయి. ఈ సందర్భంగా ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ కార్యకర్తలు మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్, సుగుణారావు, తూముల శ్రీనివాస్, సావేటి స్వామి, నజీర్, తులసిరామ్, యశ్వంత్, కొయ్యడ వెంకటేశ్వర్లు, రాజారాం, దశరథ్ రాజ్ తదితరులు ముస్తఫాను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవార్డు రామవరం ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.

# 18 న సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో కేంద్ర సాహిత్య ఆకాడమీ అవార్డు గ్రహీత నందిని సిధారెడ్డి కి పౌరసన్మానం



సిద్దిపేట, జిల్లా ప్రతినిధి ఏప్రిల్, 16: ప్రఖ్యాత కవి, సిద్దిపేట జిల్లా ముద్దు బిడ్డ, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డా క్టర్ నందిని సిధారెడ్డి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న సందర్భంగా ఈ నెల 18 న పౌరసన్మానంనిర్వహిస్తున్నట్టు ఆహ్వాన సంఘం ప్రతినిధులు తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో కార్యక్రమ కరపత్రాన్ని మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం ప్రతినిధులు TJAC చైర్మన్ G. పాపయ్య, టిపీఎఫ్ రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు G. తిరుపతి రెడ్డి, మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచారి, కార్యదర్శి, సిద్దెంకి యాదగిరి, తెలంగాణ మరసం పూర్వ అధ్యక్షులు తోట అశోక్, ఎస్ డిఎఫ్అధ్యక్షులు, పోచబోయిన శ్రీహరి,తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య, న్యాయవాది పల్లెటూరి ప్రసాద్, మురళీ కృష్ణ, తదితరులు పాల్గొని మాట్లాడారు. 18 వ తేదీ సాయంత్రం 4:30 కి సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో పౌరసన్మాన సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సభలో ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి, శాసన సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట శాసన సభ్యులు టి. హరీష్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, టీఎన్జీవో సంఘం మాజీ నాయకులు, మాజీ బివరెజెస్కార్పొరేషన్ చైర్మన్ దేవిప్రసాద్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంఘం విరహత్అలీ,టీజేసిచైర్మన్,పాపయ్య,సీనియర్ జర్న లిస్టు కె.అంజయ్య,జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు కె. రంగాచార్యలు ఆత్మీయ అతిధులుగా హాజరావుతారని తెలిపారు.. సిద్దిపేట సాహితీ మిత్రులు, సాహిత్య సంఘాలు, పౌర ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడుతారని తెలిపారు. సాహిత్య రంగంలో సిద్దిపేట పేరును దేశవ్యాప్తంగా నిలబెట్టిన గొప్ప సాహిత్య కారుడు నందిని సిధారెడ్డి అని ఆయన తన 50 ఏండ్ల సాహిత్య జీవితం లో అనేక కవితా సంపుటులు, కథా సంపుటులు, నవల, సాహిత్య వ్యాసాలు, రచించారని తెలిపారు.. సమాజం. సామాన్య ప్రజలు, తెలంగాణ నేలపై జరిగిన ప్రజాస్వామిక పోరాటలే ప్రధాన అంశాలుగా సాహిత్యం విలువరించారని తెలిపారు.. కరోనా సమయం లో జరిగిన మానవ జీవన విధ్వంసం ప్రధాన అంశం గా సిధారెడ్డి రాసిన " అనిమేష " అనే దీర్ఘ కవితా కావ్య సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించిందని తెలిపారు.. తెలంగాణ ఉద్యమంలో నందిని సిధారెడ్డి నిర్వహించిన పాత్రఅనిర్వచనీయమైనదని అన్నారు.. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ఆయన రాసిన పాటలు ప్రజల నాలుకల పై మారు మారు మోగాయని అన్నారు. ఈ క్రమంలో నందిని సిధారెడ్డి కి దక్కిన ఈ గౌరవం సిద్దిపేట జిల్లా, ఉమ్మడి మెదక్ జిల్లా, మొత్తంగా తెలంగాణ రాష్ట్రానికి దక్కిన గౌరవం అని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఈ పౌర సన్మాన కార్యక్రమానికి సాహిత్య కారులు, కవులు, రచయితలు పెద్ద సంఖ్య లో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మకలలసహకారం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యం**



నారాయణపేట, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) : ఇందిరమ్మకలలసహకారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని ప్రతి పల్లెలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఆ పథకాలు పేద ప్రజలకు నారాయణపేట జిల్లాలోని ఏ గ్రామీణ ప్రాంతాలకు చేరలేదని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేసీఆర్ గ్రామీణ ప్రాంతాలకు ఎంతో అభివృద్ధి చేస్తానని ప్రజలకు మాయమాటలు చెప్పారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఇల్లు పెన్షన్లు లతోపాటు ఆర్టీసీ లో మహిళలకు ఉచితంగా ప్రయాణం చేసే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు విద్యుత్తు ఉచితంగా ఇస్తూ పేద ప్రజల జీవితాల్లో చీకటిని ఛేదించి తెలుగులోకి తెచ్చిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని ఆయన గుర్తు చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కూడా అందించిన గొప్ప వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ మొదటి ముఖ్యమంత్రి అయిన వెంటనే దళితున్ని చేస్తానని చెప్పి ఆయనే ముఖ్య మంత్రిగా పది సంవత్సరాలు కొనసాగించి పేద ప్రజలకు ఎన్నో కష్టాలు తెచ్చారని ఈ కష్టాలను తీర్చేందుకు కాంగ్రెస్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించి వారి మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారని ఆయన గుర్తు చేశారు. నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లను గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామంలో 52 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి

**వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ కు వినతి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ( విజన్ ఆంధ్ర ) :ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాలు హన్మకొండ జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పలు కీలక డిమాండ్లను కలెక్టర్ కు వివరించి వినతిపత్రం అందించడం జరిగింది. వారు స్పందించి ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై తక్షణం చర్యలకు పూనుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్. రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏ.ఐ.ఎస్.బి. రాష్ట్ర కార్యదర్శి హకీం నవీద్, ఏ.ఐ.ఎస్.ఎఫ్. హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహ రావు, పి.డి.ఎస్.యు.హన్మకొండ అధ్యక్షులు బి.వంశీ కృష్ణ లు మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేపట్టడం వల్ల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా పాఠశాలల ఆవరణలోనే పాఠ్యపుస్తకాల విక్రయాలు జరపడం అనైతికమని, పాఠ్యపుస్తకాలు ముందస్తుగా అమ్మడమే కాకుండా విచ్చలవిడిగా ఎమ్మార్పీ ధరలకు మించి అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలుదోపిడి చేస్తున్నారని దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇంకా ఫీజు నియంత్రణ చట్టాన్ని ప్రభుత్వం పటిష్టంగా ఈ విద్యా సంవత్సరం నుండి అమలు చేయాలని, ప్రభుత్వం ఇటీవల కాలంలో ఒక కమిటీ వేసి కాలయాపన చేస్తుందని అది సరైనది కాదని వెంటనే నియమించిన కమిటీ ద్వారా పూర్తి సమాచారాన్ని సేకరించి ఈ విద్యా సంవత్సరం ఫీజుల నియంత్రణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి, ప్రభుత్వ విద్యాసంస్థల్లో తగిన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అలాగే జిల్లాలో ఖాళీగా ఉన్న డీఈఓ, ఎంఈఓ, టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలన్నారు. పాఠశాలల ఆవరణలో పాఠ్యపుస్తకాల విక్రయాలను నిలిపివేయాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి.విద్యార్థుల హక్కులను పరిరక్షిస్తూ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాలు కోరాయి. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు.హన్మకొండ-వరంగల్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు బొజ్జ జ్యోతి, లావణ్య, జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్



కూసుమంచి, ఏప్రిల్ -16( విజన్ ఆంధ్రా ): జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణతో గ్రామాలలో సమగ్ర మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి ప్రతిష్టాత్మకంగా 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏప్రిల్ 2న గ్రామ స్థాయి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా మండల కేంద్రాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉత్సాహంతో ఉన్నారని, వారిని సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న సమస్యలను స్థానిక నాయకత్వంతోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెండింగ్ నిధులను విడుదల చేసిందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి పరిష్కరించాలని, ముఖ్యంగా శానిటేషన్, వీధి దీపాల నిర్వహణ, మల్టీ పర్పస్ వర్కర్లకు సమయానికి వేతనాల చెల్లింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేయగా, ఖమ్మం జిల్లాకు సుమారు 16 వేల 500 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 2800 ఇళ్లు పూర్తయ్యాయని, 8200 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని, తొందరలోనే సుమారు 10 వేల ఇళ్లు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతాయని చెప్పారు. కూసుమంచి మండలంలో 690 ఇళ్లు మంజూరు కాగా, ఇంకా ప్రారంభం కాని 43 ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా సర్పంచులు, స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. కూసుమంచి మండలంలో కొత్త జూనియర్ కాలేజీ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణాలకు పునాది పడిందని, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అదే విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, క్వింటాల్‌కు 500 బోనస్, కల్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కూసుమంచి మండలాన్ని ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

# యువత క్రీడా రంగంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు



ఊట్కూర్, ఏప్రిల్ 16 ( విజన్ ఆంధ్ర) యువత క్రీడారంగంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తుఉంటుందని పెద్దజట్రం సర్పంచ్ వెంకటేష్, మొగ్ధంపూర్ సర్పంచ్ తిరుమలేష్ అన్నారు. గురువారం ఊట్కూర్ మండల పరిధిలోని, పెద్దజట్రం మొగ్దుంపూర్ గ్రామాల్లో మేరా యువభారత్ ఆధ్వర్యంలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమం నిర్వహించి యువజన సంఘాల సభ్యులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సర్పంచ్ లు మేరా యువభారత్ జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న యువజన సంఘాలను మేరా యువభారత్‌తో అనుసంధానం చేయడం ప్రధానఉద్దేశంఅన్నారు.ఈ అనుసంధానం ద్వారా యువజన సంఘాలకు అనేక అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యులకు వాలీబాల్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, ఫ్రిస్బీ, స్కిప్పింగ్ వంటి క్రీడా సామగ్రిని ఛత్రపతి శివాజీ .వివేకానంద యూత్ లకు క్రీడా సామగ్రిని అందజేసినట్లు చేసినట్లు తెలిపారు.మేరా యువభారత్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం చాలా గర్వకారణం అని, గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. పలు యువజన సంఘాలకు క్రీడా సామగ్రి పంపిణీ చేయడం చాలా అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు చేయడంతో యువజన సంఘాలను బలోపేతం చేసి, వారిని సామాజిక సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తాయని అన్నారు. ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లు స్వాతి, నరేందర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జగదీష్ గౌడ్, మాజీ ఎంపిటిసి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నారీ శక్తి వందన్ పాదయాత్ర మహిళా సాధికారతకు నూతన దిశ...




శేరిలింగంపల్లి.ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): బీజేపీ కేంద్ర ప్రభుత్వం మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెడుతున్న నేపథ్యంలో మన ప్రధాని నరేంద్ర మోదీ కి, బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ రోజు చందానగర్ డివిజన్ మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి బి.హెచ్.ఈ.ఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన నారిశక్తి వందన్ పాదయాత్ర లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి , జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం ఒక చట్టం మాత్రమే కాకుండా కోట్లాది మహిళల ఆశయాలకు ప్రతిరూపమని, ఇది భారత రాజకీయాల్లో ఒక కొత్త యుగానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు. గతంలో మహిళా సాధికారతపై మాటలు మాత్రమే వినిపించగా, అమలు చేయడానికి ధైర్యం చూపిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని ఇప్పటివరకు పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉండగా, ఈ బిల్లు ద్వారా 33% రిజర్వేషన్ అమలు చేయడం వల్ల మహిళల రాజకీయ భాగస్వామ్యం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ఇది పాలనలో పారదర్శకత, నాణ్యతను పెంచడమే కాకుండా, మహిళల సమస్యలకు త్వరితగతిన పరిష్కారాలు అందే మార్గాన్ని సృష్టిస్తుందని బీజేపీ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం చేపట్టిన బేటీ బచావో–బేటీ పడావో, ఉజ్వల యోజన, స్వచ్ఛ భారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జనధన్ యోజన వంటి పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక, సామాజిక, ఆరోగ్య పరమైన బలాన్ని అందించిందని పేర్కొన్నారు. నేడు మహిళలు ఇంటికే పరిమితం కాకుండా వ్యాపార రంగాల్లో రాణిస్తూ, ఆర్థిక స్వావలంబన సాధిస్తూ, నాయకత్వ స్థానాలకు ఎదుగుతున్నారని 'నారీ శక్తి వందన్ అధినియమ్' ద్వారా కల్పించిన 33% రిజర్వేషన్‌తో మహిళలు చట్టసభల్లో నిర్ణయాధికారులుగా ఎదిగి దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించబోతున్నారని, ఇది "మహిళల అభివృద్ధి" నుంచి "మహిళా నేతృత్వంలోని అభివృద్ధి" వైపు దేశాన్ని తీసుకెళ్తున్న మహత్తర అడుగు అని పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవం నుంచి ఆర్థిక స్వాతంత్ర్యం, అక్కడి నుంచి నాయకత్వం వరకు సమగ్ర ప్రగతిని సాధించే దిశగా ఈ నిర్ణయం మార్గదర్శకంగా నిలుస్తుందని, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, బీజేవైఎం నాయకులు, మహిళా నాయకులు, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## గిరిజన మహిళా ఎదుగుదల ను ఓర్వలేక తప్పుడు ఆరోపణలు

### -- దళిత -గిరిజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్

### -- దోషులను కఠినంగా శిక్షించాలి

మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర గిరిజన మహిళ ఎదుగుదల చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దళిత గిరిజన సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఐతీ. మల్లెపోగు శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూడవత్ రమేష్ నాయక్ లు ఆరోపించారు. మంగ్లీని అరెస్టు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. గురువారం మహబూబ్ నగర్ పట్టణ కేంద్రం లోని = అండ్ దీ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మేము దళిత గిరిజన సంఘాల ప్రతినిధులుగా, ఇటీవల సింగర్ మంగ్లీ పేరుతో వెలుగులోకి వచ్చిన వివాదాస్పద అంశంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని కులం లేదా వర్గాల మధ్య విభేదాలకు దారితీసేలా మలచకూడదు. దళిత ˙ గిరిజన సమాజం ఎప్పుడూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసుపై తక్షణం, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి. బాధితులకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలి. తప్పుడు ప్రచారాలు, అపోహలను నియంత్రించాలి. ఎవరి గౌరవానికీ భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమం లో దళిత–గిరిజన సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మల్లెపోగు శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూడవత్ రమేష్ నాయక్ నాయకులు, కిషన్ పవర్,కాత్రవత్ రమేష్ నాయక్, కిషన్ పవర్, రవి, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి - జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 16, (విజన్ ఆంధ్ర):రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్ సూచించారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'రోడ్డు భద్రత అవగాహన' సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, సూచిక బోర్డులు, హెచ్చరిక లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. కేవలం చట్టాలు సరిపోవని, ప్రజల్లో ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపు అత్యంత అవసరమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం మానుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలను వివరించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ (రెవెన్యూ) కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, రెవెన్యూ, రవాణా, పోలీసు, మున్సిపల్ శాఖల అధికారులు, రోడ్లు–భవనాల శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 16: పార్లమెంట్ లో నేడు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన నిరంతర ప్రజా సేవకుడు, పెద్దలు వేం నరేందర్‌రెడ్డి తెలంగాణ ప్రజల గురించి, సమస్యల గురించి పార్లమెంట్ లో రాష్ట్ర హక్కులు, నిధుల గురించి తెలంగాణ ప్రభుత్వం తరపున పోరాటం చేసి, రాజ్యసభలో తెలంగాణ వాణి మరింత బలంగా వినిపించి తెలంగాణ అభివృద్ధి వారి భాగస్వామ్యం మరింత ఉండాలని కోరారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి



డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మరియు తెలంగాణ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

# దొంగ సయ్యద్ నవీద్ అలీ @ బడా ముష్రఫ్ పై పిడి యాక్ట్ నమోదు

**ఇప్పటివరకు ఇతనిపై 23 కేసులు నమోదు**
**20 దొంగతనం కేసులు, మూడు గంజాయి కేసులు నమోదు**
**సెల్ఫోన్ స్నాచింగ్ మరియు దోపిడి లకు పాల్పడిన నిందితుడు.**
**ప్రవర్తన మార్చుకోకుండా మరల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగపై పిడి యాక్ట్ నమోదు**
**ఇదివరకే చర్లపల్లి జైలు లో ఉన్న నిందితునికి పిడి యాక్ట్ పత్రాలు అందజేత.**
**వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్**
**( నిందితుడి వివరాలు**
**సయ్యద్ నవీద్ అలీ@బడా ముష్రఫ్@ ముషూ S/O సయ్యద్ జహీర్, సంజయ్ నగర్, ఆదిలాబాద్.)**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 16,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ , నిర్మల్, నిజామాబాద్ జిల్లాల పరిధిలో వరుస దొంగతనాలకు,సెల్ ఫోన్ స్నాచింగ్ కు, దోపిడీలకు పాల్పడుతున్న దొంగ సయ్యద్ నవీద్ అలీ ఏబడా ముష్రఫ్ ఏ ముషూ పై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు పిడి యాక్ట్ నమోదు చేశారు. నిందితుడు గత కొన్ని సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతూ, ఇప్పటివరకు సుమారు 20 దొంగతనం కేసుల్లో, 3 గంజాయి కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, సయ్యద్ నవీద్ అలీ ఏబడా ముష్రఫ్, సంజయ్ నగర్ ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వ్యక్తి, గత కొన్ని సంవత్సరాలుగా దొంగతనాలకు, దోపిడీలకు, సెల్ఫోన్ స్నాచింగ్ కు పాల్పడుతూ ఉన్నాడని తెలిపారు. ఇతనిపై 23 కేసులు నమోదు కాగా, అందులో 1 కేసులో కోర్టు ద్వారా నేరం నిరూపణ పొంది జైలు శిక్షను అనుభవించారు. జైలు నుండి విడుదలైన తర్వాత ఈ మధ్యలో అతనిపై 1 టౌన్, టూ టౌన్ గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లోఏ 6 కేసులు నమోదు అయినవని తెలిపారు. గతంలో పలుమార్లు చేసిన దొంగతనాలకు జైలు శిక్ష అనుభవించినా, జైలు నుంచి విడుదలైన తరువాత కూడా తన ప్రవర్తనలో మార్పు లేకుండా మళ్లీ దొంగతనాలకు పాల్పడుతూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాడు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రజల భద్రతను కాపాడడం కోసం ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ నిందితుడిపై మళ్లీ పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగింది. ఇదివరకే పలు నేరాలు చేసిన కేసులలో చర్లపల్లి జైలులో ఉన్న నిందితునికి అక్కడే పీడీ యాక్ట్ పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. నిందితుల అక్రమ కార్యకలాపాలను అరికట్టడమే పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ మాట్లాడుతూ, పదేపదే నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టం పట్ల ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్



కూసుమంచి , ఏప్రిల్ – 16 ( విజన్ ఆంధ్ర ): పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా నియమిత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం పాలేరు నియోజకవర్గం పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రంలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 108 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలు, ప్రధాన భవన నిర్మాణాల పనుల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. పనులను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఉన్నత విద్య, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం పూర్తయితే స్థానిక యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. అదే విధంగా కూసుమంచిలో నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి పూర్తి కావడంతో పరిసర ప్రాంతాల ప్రజలకు తక్షణ, మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు.అలాగే ప్రజలకు ఉప యోగపడే ఈ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయితే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని, అందుకుగాను సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకతతో,బాధ్యతతో పనులు నిర్వహిం చడం ద్వారా జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

# 2026-2027 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు దోస్త్ ద్వారా అవకాశం

**ఇంటర్ పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి**
**ఇచ్చోడ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అచ్చి శ్రీనివాస్**

ఇచ్చోడ, ఏప్రిల్ 15, (విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇచ్చోడ లో 2026˙2027 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు దోస్త్ ప్రక్రియ ద్వారా డిగ్రీ ప్రవేశాలు పొందవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అచ్చి శ్రీనివాస్ తెలిపారు. ఉన్నత విద్యా మండలి కమిషనర్ కార్యాలయం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రవేశాల తేదీలు ఈ విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. మొదటి దశ దోస్త్ షెడ్యూల్: నమోదు: 15-04-2026 నుండి 07-05-2026 వరకు, వెబ్ ఆప్షన్లు: 30-04-2026 నుండి 08-05-2026 వరకు,సీట్ అలాట్‌మెంట్: 14-05-2026,సెల్ఫ్ ఆన్‌లైన్ రిపోర్టింగ్: 15-05-2026 నుండి 23-05-2026 వరకు,రెండవ దశ దోస్త్ షెడ్యూల్: నమోదు: 15-05-2026 నుండి 25-05-2026 వరకు,వెబ్ ఆప్షన్లు: 15-05-2026 నుండి 26-05-2026 వరకు,సీట్ అలాట్‌మెంట్: 30-05-2026,సెల్ఫ్ రిపోర్టింగ్: 31-05-2026 నుండి 05-06-2026 వరకు, మూడవ దశ దోస్త్ షెడ్యూల్: నమోదు: 31-05-2026 నుండి 15-06-2026 వరకు,వెబ్ ఆప్షన్లు: 31-05-2026 నుండి 16-06-2026 వరకు,సీట్ అలాట్‌మెంట్: 20-06-2026,సెల్ఫ్ రిపోర్టింగ్: 20-06-2026 నుండి 25-06-2026 వరకు

తరగతుల ప్రారంభం: 01-07-2026 నుండి తరగతులు ప్రారంభమవుతాయి. ప్రిన్సిపాల్ అచ్చి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడ లో రెగ్యులర్ ప్రిన్సిపాల్ పర్యవేక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, చక్కటి వసతులు, సౌకర్యవంతమైన విద్యా వాతావరణం ఉన్నందున విద్యార్థులు స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల ఇచ్చోడకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కళాశాలలో బి.ఏ., బి.కాం., బి.ఎస్సి. (మాథ్స్), బి.ఎస్సి. (బిజెడ్సి) తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు తమ అభిరుచికి అనుగుణంగా గ్రూపుల్లో ప్రవేశాలు పొందాలని సూచించారు.

# రబీ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి తన చాంబర్లో రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి వరి పంటలు కోతలదశకు చేరుకున్నాయని, రైతులు పంట కోసిన వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభించే విధంగా వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సీజన్లో దాదాపు 3.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రానున్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. కాబట్టి వెంటనే ముందుగా కోతకు వచ్చే మండలాల్లో వెంటనే ఐకెపి, పిఎసిఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో బరువు కొలిచే యంత్రాలు, తేమయంత్రాలు, గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా వరి ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులకి కేంద్రాల్లో తాగునీరు, నీడ సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కేంద్రాల నిర్వహకులకు ఇంకా ఎవరికైనా శిక్షణ ఇవ్వకుంటే వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమైన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు వేగంగా చేసే విధంగా నిర్వాహకులకు సూచనలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఏమైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఇక ధాన్యాన్ని నిలువ చేయడానికి గోదాములను సిద్ధం చేయాలని మార్కెటింగ్ అధికారికి సూచించారు. మిల్లర్లకు సంబంధించి వరి ధాన్యం కేటాయింపులు కచ్చితంగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించిన వారికి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డి సి ఓ రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా మార్కెట్ దుకాణాల కేటాయింపు : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి టౌన్‌లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో ఉన్న దుకాణాలు, సూపర్ మార్కెట్ మరియు బ్యాంక్వెట్ హాల్ లను పారదర్శకంగా, లాటరీ పద్ధతి ద్వారా కేటాయించనున్నట్లు, ఆసక్తి గలవారు నిర్దేశిత గడువులోపు దరఖాస్తు చేసుకోగలరని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ లాటరీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో మొత్తం 32 షాపులు అందుబాటులో ఉండగా, బ్యాంక్, సూపర్ మార్కెట్‌తో పాటు ఫస్ట్ ఫ్లోర్‌లో బ్యాంక్వెట్ హాల్ కూడా లాటరి ద్వారా కేటాయించబడనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి గడువు 18-04-2026 సాయంత్రం 5.00 గంటల వరకుగా నిర్ణయించ బడింది. దరఖాస్తు ఫారం పొందడానికి ఫీజు రూ.2,500/–గా నిర్ణయించ బడింది. దరఖాస్తు ఫారం పొంది అప్లై చేసుకునేవారు దరఖాస్తు ఫారం తో పాటు నిర్దేశిత డీడీ ని కూడా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. దుకాణాలకు రూ.15,000/–గా ఉండగా, బ్యాంక్వెట్ హాల్‌కు ఈఎండీ రూ.50,000/– మరియు బ్యాంక్ & సూపర్ మార్కెట్‌కు ఈఎండీ రూ.25,000/–గా నిర్ణయించబడింది. లాటరీ నిర్వహణ తేదీ 21-04-2026 ఉదయం 11.00 గంటలకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించ బడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. డిమాండ్ డ్రాఫ్ట్ Secretary, AMC, Wanaparthy Town పేరున తీసుకుని రావలెను. షాపుల కేటాయింపు (32) షాపులలో జనరల్ కేటగిరి (16) షాపులు, బి.సి కేటగిరి (08) షాపులు, యస్.సి.కేటగిరి (05) షాపులు, యస్.టి కేటగిరి (02) షాపు, మరియు పి.హెచ్.సీ కేటగిరి (01) మొత్తం 32 షాపులు కలవు Lottery పద్ధతి ద్వారా జరుపబడును. కేటాయింపులో నిబంధనలు షరతులు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయపు పనివేలలో నేరుగా కాని లేదా సెల్ నెంబర్లు 7330733 292 మరియు 7893633678 ఫోన్ చేసి తెలుసుకొనవలసిందిగా విజ్ఞప్తి.

# రైతులు పంట మార్పిడి పద్ధతిని పాటించాలి



గోపాల్ పేట్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 16:- రైతులు ఎప్పుడు ఒకేలా వరి పంటనే కాకుండా పంట మార్పిడి పద్ధతిని పాటించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు గురువారం మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందల సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగానే అందుతున్నాయని. రైతులు రసాయనక ఎరువుల వాడకం తగ్గించాలని అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి ప్రమాదాల నివారించాలని కోరారు. డి టి ఓ మానస ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అక్కడికి వచ్చిన వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. పోలికే పాడు గ్రామంలో పూర్తిగా మధ్యాహ్నం నిషేధించిన గ్రామ సర్పంచ్ నక్క బంగారాయాలను జిల్లా కలెక్టర్ ఆదర్శవభి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లల చిన్నారెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వర్లు సిఐ రత్నం మండల అధికారులు సర్పంచులు ఉపసర్పంచులు పాల్గొన్నారు

# అవగాహనతోనే మార్పు సాధ్యం : "వేగం కన్నా ప్రాణం మిన్న"

**ప్రమాదానికి గురైన కారును ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు.**

**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అదనపు డీజీ**

**"అరైవ్ అలైవ్" లో భాగంగా ప్రమాదాల నివారణకు కృషి**

**ప్రభుత్వ ఆమోదిత రేడియం స్టిక్కర్లను లారీలకు అతికించిన అదనపు డీజీపి**

**గ్రేహౌండ్స్ మరియు ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డా అనిల్ కుమార్**





ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 16, (విజన్ ఆంధ్ర) అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ వినూత్న చర్యలు చేపట్టింది. అతివేగంతో జరిగిన ప్రమాదానికి గురైన కారును ప్రజలకు కనిపించే విధంగా గుడిహత్నూర్ సమీపంలో ఏర్పాటు చేసి, గ్రేహౌండ్స్ మరియు ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డా అనిల్ కుమార్ చే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు. అదేవిధంగా భారీ వాహనాలకు వెనుక భాగంలో ప్రభుత్వం ఆమోదిత ఎరుపు రంగు రేడియం స్టిక్కర్లను అతికించడం జరిగింది. వీటి ద్వారా ఎంత దూరం నుండి అయినా రేడియం స్టిక్కర్ల పై లైట్ పడినట్లు అయితే అవి మెరుస్తూ రోడ్లపై ఉన్న వాహనాలను వాహనదారులను కనిపించే విధంగా ప్రతిబింబిస్తాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అవగాహన ద్వారానే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. వేగం వల్ల జరిగే ప్రమాదాల తీవ్రతను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ విధంగా ప్రమాదానికి గురైన కారును ప్రదర్శనగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ముఖ్యంగా ఓవర్ స్పీడ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల అవకాశాలు అధికమవుతాయని హెచ్చరించారు. ఒక్క క్షణం నిర్లక్ష్యం ప్రాణ నష్టానికి దారితీస్తుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనను జిల్లా పోలీసు శాఖ మరియు సోమ హైవే సంస్థల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, పరిపాలన అదనపు ఎస్పీ పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సోమ సంస్థ సిబ్బంది, ఇచ్చోడా సీఐ సిహెచ్ రమేష్, గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం : రెండేళ్లలో అద్భుత ప్రగతి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి
- భద్రతే ప్రాధాన్యతగా రోడ్డు భద్రత వారోత్సవాలు
- కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : తెలంగాణలో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, ఆ దిశగానే పని చేస్తోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని పెబ్బేరు మండల కేంద్రంలో సహారా ఫంక్షన్ హాల్ నందు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కార్యక్రమం తో పాటు 'అరైవ్ అలైవ్ ' రోడ్డు భద్రత కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి తో పాటు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అందించిన సందేశాన్ని చదివి గ్రామ ప్రజలకు వినిపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత రెండున్నర ఏళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చదివి వినిపించారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రెండున్నరేళ్ళ క్రితం కొలువుతీరినహెూప్రజా ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, ఆ దిశగానే పని చేస్తోందని తెలిపారు. ఈ రెండున్నరేళ్ళ ప్రజలకు చేసిన మంచిని వివరించేందుకు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గొప్ప కార్యక్రమం తీసుకురావడం సంతోషం కలిగిస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం తో పాటు ప్రజల భద్రత కూడా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత ని, అందులో భాగంగానే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను నిలుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి బాగా ఖర్చు చేస్తుందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఎంత ఎత్తుకు ఎదిగిన సొంత ఊరిపై మమకారం కలిగి ఉండాలని, సొంత ఊరికి సేవ చేయాలని సూచించారు. పెబ్బేరు మండలం మంచి విద్యావంతులు చైతన్యం కలిగిన ప్రాంతమని, రాబోయే రోజుల్లో డీలిమిటేషన్లో భాగంగా పెబ్బేరు నియోజకవర్గం అవకాశాలు ఉన్నాయని, కాబట్టి ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకొని పట్టణాన్ని మంచిగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. బెల్ట్ షాపులు లేకుండా గ్రామాలను తీర్చిదిద్దుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పట్టణాల్లో 33% పచ్చదనం కనిపించే విధంగా ప్రతి ఒక్కరూ చొరవ చూపించాలన్నారు. అదేవిధంగా రైతులందరూ పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. కృత్రిమ ఎరువుల అత్యధికంగా వాడకుండా సేంద్రియ ఎరువులను ఉపయోగించి వ్యవసాయం చేయాలని సూచించారు. ప్రస్తుతం పామాయిల్ కు మంచి డిమాండ్ ఉందని రైతులు పంట వేయడానికి ముందుకు రావాలని తెలియజేశారు. పెబ్బేరు మండలంలో 4138 మంది రైతులకు గాను మొత్తం రూ. 35.08 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 11,459 మంది రైతులకు గాను 24,215 ఎకరాలకు రూ. 14.52 కోట్లు పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను అందించడం జరిగిందన్నారు. మండలంలో మొత్తం 10,783 రేషన్ కార్డులు ఉండగా, వాటిలో కొత్తగా 4398 రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఈ రెండున్నర ఏళ్లలో ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అందించింది, ఏ విధమైన అభివృద్ధి చేసింది అనే విషయాలను ప్రజలకు వివరించడమే కాకుండా, ఇంకా ప్రజలకు కావాల్సిన అవసరాలను తెలుసుకునేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, గృహ జ్యోతి, రేషన్ కార్డులు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను ప్రజలకు వివరించారు. విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం త్వరలోనే పాఠశాలల విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ సదుపాయాన్ని కూడా అమల్లోకి తీసుకురానుందని తెలిపారు. పెబ్బేరు మండలం విషయానికి వస్తే మండలంలో 364 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. మొత్తం 4046 మంది రైతుల నుంచి 2025-26 ఖరీఫ్ పంట కొనుగోలు చేసి జరిగిందన్నారు. 6737 మంది మహిళలకు ఏకరూప చీరలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 1144 మహిళా స్వయం సహాయక సంఘాలకు 1.81 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలు కరెంటు బిల్లు భారాన్ని మోయకుండా ఇబ్బందులను తొలగిస్తూ గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామంలో 4894 మంది లబ్ధిదారులు గృహజ్యోతి ఫలాలను పొందుతున్నట్లు తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని గుర్తు చేశారు. హెల్మెట్ ధరించి బైక్ నడపాలని చెప్పారు. ఈ సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా 26 మంది మరణించిన విషయాన్ని తెలుపుతూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంభించాలని సూచించారు. డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూహెూహెూప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో డి ఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో యాదయ్య, డిటిఓ మానస, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ సుమిత్ర, కార్మిక శాఖ అధికారి రవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, నాయకులు యాదయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన కాంగ్రెస్ పార్టీతో సాధ్యం

## డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



మహబూబ్ నగర్ రూరల్ ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర పేదరిక నిర్మూలనకు కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని డిసిసి అధ్యక్షులు అంగంపల్లి సంజీవ్ కుమార్ ముదిరాజ్ అన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అని అన్నారు. గురువారం హన్వాడ మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు కావాలి అంజమ్మ వెంకట్రాములుకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పేదలెవరు ఇల్లు లేకుండా ఉండవద్దని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. విద్య, వైద్యం మెరుగైన స్థాయిలో అందించడం ద్వారా పేదలు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని, అందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలను పేదలకు చేరే వేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గోనెల శ్రీనివాస్, సర్పంచ్ యాదయ్య, నాయకులు పాలమూరు యాదయ్య, అంజి, పుల్లయ్య, వెంకటయ్య. బి చందు యాదవ్. వినయ్ కుమార్. చందు ముదిరాజ్. తదితరులు పాల్గొన్నారు.

# మిడ్జిల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడుగా ఎడ్ల శంకర్ ముదిరాజ్



మిడ్జిల్ ,ఏప్రిల్ 16, విజన్ ఆంధ్ర, మిడ్జిల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా ఎడ్ల శంకర్ ముదిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల సర్పంచులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండల సర్పంచ్ ల సంఘం కమిటీ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు మహిన్ షేక్ జహంగర్, బొల్గం నాగరాజు, కోశాధికారులు సువర్ణమ్మ, ప్రదాన కార్యదర్శిలు రాములు, శ్రీశైలం యాదవ్ కార్యదర్శ సభ్యులురాజునాయక్, మణి శంకర్ గౌరవ సభ్యులఅంజన్ రెడ్డి, మాధురి మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుజాత, మంగమ్మ, వెంకట్ రాములు, శశికళ తదితరులు ఉన్నారు. సంఘం అధ్యక్షుడు ఎడ్ల శంకర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు ఎన్నుకున్నందుకు తోటి సర్పంచ్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో పాల్గొంటానని తెలియజేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిబద్ధతకు కులగణన గీటురాయి

## -- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్



మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దేశవ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా మహబూబ్ నగరంలోని తెలంగాణ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో నిబద్ధతతో కులగణనను విజయవంతంగా పూర్తి చేశారని ప్రశంసించారు. గత కొన్ని సంవత్సరాలుగా కులగణన నిర్వహించాలని రాహుల్ గాంధీ పదేపదే డిమాండ్ చేస్తున్నప్పటికీ, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అగ్రకులాలకు ప్రాధాన్యత ఇస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సముచిత న్యాయం చేయలేదని విమర్శించారు. అన్ని కులాల ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ సమాన హక్కులు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఆ దిశగా ఈ కులగణన కీలక అడుగుగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, సిరాజ్ ఖాద్రీ, మీడియా సెల్ ఇంచార్జీ సిజే బెనహర్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ నగర కార్పొరేటర్లు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉష్ణోగ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత.

విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్ 16వేసవిలో ఉష్ణోగ్రత రోజుకు తీవ్రమవుతున్న దృష్ట్యా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలలో ఇతర జిల్లాల కంటే అధికంగా ఉష్ణోగ్రత నమోదు అవుతున్న దృష్ట్యా జిల్లాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వృద్ధులు, పిల్లలు, గర్భిణులు, వ్యవసాయ, నిర్మాణ, రవాణా, పారిశుధ్య కార్మికులు ఎండ వేడిమి నుండి మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. జిల్లాస్థాయిలో సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి జిల్లాలో అమలు చేసే కార్యచరణపై సమీక్షించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వేడి సంబంధిత అనారోగ్యాలు, ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. సామాజిక, ప్రభుత్వ భవనాలు, బస్టాండ్ వంటి ప్రజల రద్దీ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు రాను రెడ్ క్రాస్, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక బృందాల సహకారం తీసుకోవాలని తెలిపారు. ఉష్ణోగ్రత సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జాతీయ ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థ నమూనాల ప్రకారం సంబంధిత శాఖల నుండి వడగాలి ప్రభావిత నివేదికలు అందేలా జిల్లా ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పర్యవేక్షించాలని, వడగాలి ప్రభావిత జిల్లాలలో ప్రజలకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందేందుకు చలివేంద్రాలు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. శరీరం డిహైడ్రేట్ కాకుండా ప్రజలు తగినంత నీరు తీసుకునేలా అవగాహన కల్పించాలని, వృద్ధులు, పిల్లలు, మహిళలు అధిక ఉష్ణోగ్రత సమయంలో బయటకు రాకుండా జాగ్రత్తలు వహించేలా సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్దిష్టప్రాంతాల ఉష్ణోగ్రతలు, వాతావరణ పరిస్థితుల సమాచారం కోసం అధికారులు సంబంధిత వెబ్ సైట్ ల ద్వారా వివరాలు పరిశీలించాలని, తదనుగుణంగా జిల్లాలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వడదెబ్బకు గురైన వారి కొరకు ప్రథమ చికిత్స కిట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో అధిక వడగాలుల ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయడం, సందేశాలు, రేడియో, టి వి, సోషల్ మీడియా ద్వారా సకాలంలో హెచ్చరికలను ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు, పంచాయతీ కార్యాలయాల వంటి ప్రజాభవనాలను గుర్తించి అవసరం మేరకు తాత్కాలిక శీతలీకరణ కేంద్రాలుగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వడదెబ్బకు అందించే చికిత్సకు అవసరమైన మందులు, ఇతర సామాగ్రి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# తక్షణమే ధాన్యం కొనుగోలును వేగమంతం చేయాలి

## తాలు తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్న అధికారులు సిపిఐ ఆధ్వర్యంలో రైతు సంఘం రాస్తారోకో







మునుగోడు ఏప్రిల్ 16(విజన్ఆంధ్ర న్యూస్) మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఐకెపి వడ్ల కేంద్రాలను ఏర్పాటు చేశారు నెల రోజులుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి కాంటాల కోసం ఎదురుచూస్తున్న రైతులను తాలు తేమ పేరు తోటి అధికారులు ఇబ్బందులకు గురి చేయటం సరికాదని డిమాండ్ చేశారు, గురువారం రోజున స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు, ఈ సందర్భంగా సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురజా రామచంద్రం మాట్లాడుతూ. నెలల తరబడి ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందికి గురి చేస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వ మద్దతు ధర కొనుగోలు చేయాలని అన్నారు, ఆరుగాలం శ్రమించి మార్కెట్కు తీసుకొస్తే పలు ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు, మిల్లర్లు అధికారులు కుమ్మక్కై రైతుల ధాన్యాన్ని హాజరైన తాలు తేమ పేరుతో కొనుగోలుకు నిరాకరించడం సరికాదన్నారు, ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని తెలిపారు, రాస్తారోకో సందర్భంగా స్థానిక పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ నేలపట్ల నరేష్ రైతులకు న్యాయం చేస్తామని కొనుగోలు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు, అయిన సిపిఐ రైతు సంఘం నాయకులు బిస్మించి కుసోవడంతో పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేశారు,ఈ కార్యక్రమంలో. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుల్గురి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు బండమీది యాదయ్య, మందుల పాండు, ఈదులకంటి కైలాస్, కాగితం వెంకన్న, దుబ్బ వెంకన్న, కురుమర్తి ముత్తయ్య, తీర్పారీ కృష్ణయ్య, కటుకూరి లింగస్వామి, చిరగోని శంకర్, నరసింహ, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

మునుగోడు ఏప్రిల్ 16(విజన్ఆంధ్ర న్యూస్)మండల పరిధిలోని స్థానిక సత్య ఫంక్షన్ హాల్లో బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రజాప్రతినిధులు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు,మండల అధికారులు ప్రగతి ప్రణాళిక నివేదికలను చదివి వినిపించారు, గ్రామ సర్పంచులు గ్రామ అభివృద్ధి పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో. మండల అధకారులు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.



# పెండింగ్ వేతనాలు వెంటనే అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో సమావేశం.




విజన్ ఆంధ్ర ,అసిఫాబాద్ ఏప్రిల్ .16 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన హాస్టల్ వర్కర్లకు 8 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించని పక్షంలో యూనియన్ గా చేసే ఆందోళన కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది – తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్, మరియు డైలీవేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ డైలీవేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలోని ఆసిఫాబాద్ గిరిజన బాలుర పాఠశాలలోని వర్కర్లతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా జాయింట్ సెక్రటరీ వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ డైలీవేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్ల కు గత 8 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వేసవి సెలవులు దగ్గర కావస్తున్నప్పటికీ ఇంతవరకు గత ఏడాది సమ్మర్ క్యాంపు వేతనాలు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు,గతంలో చేసిన సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని సమ్మె సందర్భంగా గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చేలాచూడాలనీ లేని పక్షంలో యూనియన్ గా చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు ,హాస్టల్స్ మరియు డైలీవేజీ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అరిగెల కోటయ్య జిల్లా నాయకులు కుమ్రం సత్యవతి కోవ సురేందర్, నైతం మధుకర్, తుమ్రం నాగరావు, వెడ్మ తిరుమల్ రావ్, నైతం తారబాయి

# తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి సభ్యునిగా మహమ్మద్ ఘాజి నియామకం



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 16 (విజన్ఆంధ్ర)ద: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాలకు పాలకమండలి సభ్యులను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గారి పేరు మీదుగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ యోగిత రాణ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ ఉత్తర్వుల్లో భాగంగా కామారెడ్డి జిల్లా చెందిన మహమ్మద్ ఘాజిని ుఎశ్రీఖఅస్త్రుఖు ఖఅఱజవతీంఱఎ పాలకమండలి (ఈసీ) సభ్యునిగా నియమిస్తూ జీవో విడుదలైంది. ఈ సందర్భంగా మహమ్మద్ ఘాజి తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ముఖ్యంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పేరుతో స్థాపించబడిన తెలంగాణ యూనివర్సిటీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉండటం గర్వకారణమని ఆయన అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అన్ని రంగాలలో కృషి చేస్తూ, యూనివర్సిటీని ఉన్నత స్థానంలో నిలిపేందుకు అధికారులతో సమన్వయంగా పనిచేస్తానని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని మహమ్మద్ ఘాజి స్పష్టం చేశారు.

# కల్లూరు లో అరైవ్ ఆలైవ్ నిర్వహించిన పోలీస్ శాఖ





కల్లూరు, ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర ) : పట్టణం లోని ప్రధాన అంబేద్కర్ సెంటర్ వద్ద ఏసీపీ వసుంధర యాదవ్,ఎస్సై డి హరిత ఆధ్వర్యంలో అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ రహదారి భద్రతా చర్యల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలపైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయన్నారు. నిర్ణీత వేగ పరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం, ఓవర్ టేక్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు ఆక్రమణదారులకు నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమం కల్లూరు మున్సిపాలిటీ చైర్పర్సన్ ధరావత్ మోహన్ నాయక్, మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, బిరవల్లి మాధవ్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హెచ్పీవీ టీకాపై అవగాహన




ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర : ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రామారావు ఖమ్మం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్ఎస్సీ కాలనీతో పాటు రెండు ప్రైవేట్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా 14 సంవత్సరాలు పూర్తిచేసి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు హెచ్పీవీ టీకాపై అవగాహన కల్పిస్తూ వారిని ప్రోత్సహించారు. ఆయన మాట్లాడుతూ హెచ్పీవీ అనే వైరస్ ముఖ్యంగా గర్భాశయ ముఖ క్యాన్సర్ మాత్రమే కాకుండా గొంతు, యానల్ భాగం, యోని సంబంధిత ఇతర క్యాన్సర్లకు కూడా కారణమవుతుందని తెలిపారు. ఈ టీకా ద్వారా ఇటువంటి ప్రమాదకరమైన క్యాన్సర్లను పెద్ద మొత్తంలో నివారించవచ్చని వివరించారు. ముఖ్యంగా ఈ వయస్సులో టీకా తీసుకుంటే రోగనిరోధక శక్తి బాగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా ఈ టీకా ఉచితంగా అందుబాటులో ఉందని, ప్రైవేట్ రంగంలో తీసుకుంటే రెండు వేల నుంచి నాలుగు వేల రూపాయల వరకు ఖర్చువుతుందని తెలిపారు. తాజా మార్గదర్శకాల ప్రకారం ఈ టీకా ఒకే మోతాదుగా ఇస్తున్నారని, ఇది పూర్తిగా సురక్షితమై ప్రభావవంతమైందని వివరించారు. ఈ సందర్భంగా ఇప్పటికే టీకా తీసుకున్న బాలికల నుండి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలాగే టీకా తీసుకోవడానికి బాలికలు తల్లిదండ్రులతో కలిసి అల్పాహారం తీసుకున్న తరువాత రావాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికలు తమ ఆరోగ్యంపై చైతన్యం పెంచుకొని ముందుకు రావాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కూడా సహకరించి ఈ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన సూచించారు.

# రోడ్డు భద్రత పై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్

## - డి. జి.పి.శివ ధర్ రెడ్డి








మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర రోడ్డు భద్రతపై అవగాహన కురిపించి ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ ద్వారా ప్రజలను చైతన్యం కురిపిస్తున్నామని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణం చంద్ర గార్డెన్ లో పోలీసు శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డి . జి.పి) శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహిస్తున్న "ఆరైవ్ అలైవ్ " కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలలో ట్రాఫిక్ నిబంధనల పై, రోడ్డు భద్రత నియమాల పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడటమే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలాగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఒక్క రోడ్డు రవాణా శాఖ, పోలీసు శాఖ మాత్రమే కాకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి రోడ్డు భద్రత నియమాల పై ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించి విజయవంతం చేయాలని డి.జి. పి పిలుపునిచ్చారు. గత సంవత్సరం రాష్ట్రంలో 800 మంది హత్యలకు గురై ప్రాణాలు కోల్పోతే, అంతకు పది రెట్లు దాదాపు 7500 మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయారు. వీటిలో ముఖ్యంగా 70 శాతం మంది ద్విచక్ర వాహనదారులు అలాగే 30 శాతం మంది కాలినడకన పోయేవారు ఎక్కువగా ఉన్నారుని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నవారు ఎక్కువగా 10-15 సంవత్సరాల నుండి 45-50 సంవత్సరాల వయసు గలవారు ఎక్కువగా ఉన్నారని, వీరంతా వారి కుటుంబాలకు ఆధారమైనటువంటి వారని, అలాగే దేశానికి ఎంతో విలువైన సంపద అని, వారిని రోడ్డు ప్రమాదాలలో కోల్పోవడం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం కావడమే కాకుండా, దేశానికి కూడా ఎంతో నష్టం అని డి.జి.పి ఆవేదన వ్యయం చేశారు. ప్రజలు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించి స్ట్రాప్ బిగించుకోవాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ ను తూచా తప్పకుండా వేసుకోవాలని అన్నారు, లేని పక్షంలో ప్రమాద సమయంలో ఎయిర్ బ్యాగులు తెరుచుకొవని, ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని అన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ మితిమీరిన వేగాన్ని నివారిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడిపి తమ ప్రాణాలనే కాకుండా తమ తోటి వారి ప్రాణాలను కూడా కాపాడే విధంగా బాధ్యతతో మెలగాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, పిల్లలు వారి తల్లితండ్రులకు, స్నేహితులకు, బంధువులకు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ వేసుకోవాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్ట్ వేసుకోవాలని గుర్తుచేయాలని అన్నారు. 18 సంవత్సరాలలోపు మైనర్ పిల్లలు, విద్యార్థులు ఎట్టి పరిస్థితులలో వాహనాలను నడపరాదని, 18 ఏళ్లు నిండిన తరువాత లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపేవాడు, వెనుక కూర్చునే వాడు, చిన్న పిల్లలు అందరూ హెల్మెట్ కచ్చితంగా ధరించి సురక్షితంగా ప్రయాణించి వారి గమ్యస్థానానికి చేరుకోవాలని డి.జి.పి అన్నారు. భారీ వాహనాలు నడిపే లారీ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అన్నారు. ముఖ్యంగా రహదారులపై వెళ్లేటప్పుడు భారీ వాహనాలు ఎడమవైపు నడపాలని అన్నారు. రాత్రి వేళల్లో హెడ్లైట్ల వెలుతురును తగ్గించాలని, ఎదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బంది కలగకుండా లైట్ ఫోకస్ తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా నడపాలని అన్నారు. ఈ "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని పల్లెల నుండి పట్టణాల దాకా విస్తృతంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు పెట్టి పల్లె ప్రజలకు రోడ్డు భద్రత నియమాలమీద అవగాహన కల్పించాలని, అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. మహబూబ్నగర్ జిల్లాలో కూడా జాతీయ రహదారులు ఎన్ హెచ్ 44, ఎన్ హెచ్ 167, మీద ఎక్కువ వాహనాల రద్దీ ఉండటం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని డిజిపి తెలిపారు. వీటిని నివారించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా అధికార యంత్రాంగం ఎంతో కృషి చేస్తుందని దీనికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కోరినట్టు, జడ్చర్ల పట్టణంలో ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ను, ఒక రూరల్ పోలీస్ స్టేషన్ను, ఒక మహిళా పోలీస్ స్టేషన్, ఒక సిసిఎస్ పోలీస్ స్టేషన్లను కూడా మంజూరు చేసే విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని డి .జి.పి అన్నారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖ, రవాణా శాఖ వారు రూపొందించిన పోస్టర్ ను, స్టిక్కర్లను ఆవిష్కరించారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ శాఖ, రవాణ శాఖ, విద్యాశాఖ జిల్లా యంత్రాంగం అలాగే ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని జడ్చర్ల పట్టణంలో నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిబంధనలను అతిక్రమించి ప్రమాదాలకు గురై ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారని ఎమ్మెల్యే అన్నారు. అందుకే ప్రజలకు, ముఖ్యంగా తన పార్టీ కార్యకర్తలకు, యువతకు, రోడ్డు భద్రత నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఇంటి నుంచి బయటికి వెళ్లేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలనే విషయాని గుర్తుపెట్టుకోవాలి అన్నారు. తల్లిదండ్రులు వారి మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. ముఖ్యంగా జడ్చర్ల గుండా ఎన్ హెచ్ 44, ఎన్ హెచ్ 167, జాతీయ రహదారులు ఉన్నందున ఎక్కువ వాహనాల రద్దీ ఉన్నదని, ట్రాఫిక్ జామ్ తరచూ జరుగుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జడ్చర్ల లో ఒక బైపాస్ రోడ్డు ను త్వరలోనే నిర్మించబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా డిజిపి గారిని జడ్చర్లలో ఒక రూరల్ పోలీస్ స్టేషన్ ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయవలసిందిగా ఎమ్మెల్యే కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఐఏఎస్ ఐపిఎస్ కొలువులు సాధించాలని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. గుర్తించిన బ్లాక్ స్పాట్లలో సైడ్ బోర్డులను ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయడం, అలాగే అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం పై, కారు నడిపే వారు సీటు బెల్ట్ వేసుకోవడం పై, మితిమీరిన వేగం నివారణపై, మందు తాగి వాహనాలను నడపవొద్దనే నినాదాలతో ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ముఖ్యంగా యువత రోడ్డు భద్రత నియమాలను పాటించాలని రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా వారి ప్రాణాలను కాపాడుకొని సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలని సూచించారు. జోగులాంబ జోన్ డిఐజి ఎల్.ఎస్. చౌహాన్ మాట్లాడుతూ దేశంలో హత్యల వల్ల జరిగే మరణాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ప్రజలు ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, అలాగే ఇతరులకు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించేటట్టు అవగాహన అవగాహన కల్పించి ప్రోత్సహించాలని డిఐజి తెలిపారు. జిల్లా ఎస్పీ డి జానకి మాట్లాడుతూ జిల్లాలో రహదారులపై ఇప్పటిదాకా 26 బ్లాక్ స్పాట్లను గుర్తించామని అన్నారు. ఈ ప్రాంతాల్లో తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున అక్కడ సైన్ బోర్డులను బారికేట్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు డి .జి.పి. శివధర్ రెడ్డి, జోగులాంబ జోన్ డి.ఐ.జి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి, తో కలిసి జిల్లా పోలీసు శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్లను సందర్శించి, ఉచిత డ్రైవింగ్ లైసెన్స్, ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాని ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులు, విద్యార్థినులు పెద్దఎత్తున పాల్గొని, సాంస్కృతిక నృత్యాలు, ఆటలు పాటలు పాడి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనల పై అవగాహన కలిగించారు. చివరగా 29 సంవత్సరాలుగా డ్రైవింగ్ వృత్తిలో ఉండి ఒక్క ప్రమాదం కూడ లేకూడా బస్ లను నడిపిన ఇద్దరు ఆర్. టి.సి బస్ డ్రైవర్లను డి. జి. పి సన్మానించి ప్రశంస పత్రాన్ని అందించారు. అలాగే రోడ్డు భద్రత అవగాహన మీద ఉత్తమ చిత్రలేఖనం చేసిన పాఠశాల విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సమావేశంలో ఆర్. టి . సి రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్, జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కె.పుష్పలత, మున్సిపల్ కౌన్సిలర్ లు, వివిధ శాఖల అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ముగింపు వేడుక విజయవంతం



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ( విజన్ ఆంధ్ర ) :కిట్స్ వరంగల్ లో వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్ (కిట్స్) క్యాంపస్‌లోని ఆడిటోరియంలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్)తో పాటుగా 10 విభాగాలు సంయుక్తంగా ముగింపు వేడుక విజయవంతంగా నిర్వహించబడింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. విద్యార్థులలో శీలం మరియు దృక్పథాన్ని పెంపొందించే అన్ని విద్యార్థి కార్యకలాపాలకు సాక్ యాక్టివిటీ కేంద్ర బిందువుగా ఉంది. దీని ఫలితంగా విద్యార్థులు సాంకేతికంగా ఉన్నతంగా, నైతికంగా బలంగా మరియు భావోద్వేగపరంగా సమతుల్యంగా తయారవుతారు అని తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు , కోశాధికారి పి.నారాయణరెడ్డి & హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే & కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్ కుమార్ ఇతర మేనేజ్‌మెంట్ సభ్యులు మరియు ప్రిన్సిపాల్ ప్రొ.కె. అశోక రెడ్డి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం సాక్ ఆధ్వర్యంలో పాఠ్య మరియు పాఠ్యేతర కార్యకలాపాలను విజయవంతంగా నిర్వహించినందుకు 10 క్లబ్‌ల అధ్యాపక ఇన్‌చార్జ్‌లను మరియు విద్యార్థి ప్రతినిధుల బృందాన్ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావం మరియు పట్టుదల, అంటే డి3 ఫార్ములాతో బాగా రాణిస్తున్నారు. సాంకేతిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేటప్పుడు విద్యార్థుల ఆలోచనా విధానం అత్యంత వినూత్నంగా మరియు చాలా అనుకూలంగా ఉంటుంది. ఎస్ఏసి (సాక్)లో మ్యూజిక్, డాన్స్ & ఫైన్ ఆర్ట్స్ (ఎం.డి.ఎఫ్), ఫోటోగ్రఫీ మరియు మీడియా క్లబ్ ( పి.ఎం.సి ), హ్యూమానిటీ క్లబ్, ఎన్‌సిసి క్లబ్, ఎన్ఎస్ఎస్ క్లబ్, స్పోర్ట్స్ & గేమ్స్ క్లబ్, లిటరరీ క్లబ్, టెక్నికల్ క్లబ్ & డిసిప్లినరీ క్లబ్ మరియు ఐఎస్‌టిఇ చాప్టర్ వంటి 9 క్లబ్‌లు ఉన్నాయి. వారు ఎస్ఏసి ఆధ్వర్యంలో మొత్తం 74 విజయవంతమైన సాంకేతిక వర్క్‌షాప్‌లు, సెమినార్లు మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. చివరగా విద్యార్థులు ఫీడ్‌బ్యాక్ ఇస్తూ, ఉపాధికి అవసరమైన సామర్థ్యాలను సాధించడానికి తాము జీవిత నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు వివిధ సాంకేతిక నైపుణ్యాలను సంపాదించామని హైలైట్ చేశారుఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ కె. శ్రీధర్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ & పి.ఆర్.ఓ డా. డి. ప్రభాకర చారి (ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్-పి.ఎం.సి.), వివిధ క్లబ్‌ల ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్‌లు కెప్టెన్ డా. ఎం. రణధీర్ కుమార్-ఎన్‌సిసి క్లబ్, ఎన్.ఎస్.ఎస్. క్లబ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సి.హెచ్. సతీష్ చంద్ర, ఎం.డి.ఎఫ్ క్లబ్-డా. పి.ఎస్.ఎస్. మూర్తి, హ్యూమానిటీ క్లబ్-డా. జి. శ్రీనివాస్ రావు, లిటరరీ క్లబ్-డా. డబ్ల్యూ. గ్రేస్ శాంతి, డీన్‌లందరూ, హెచ్ఓడీలందరూ, ఎం.డి.ఎఫ్ క్లబ్ ప్రెసిడెంట్ ఎన్. సంహిత, వైస్ ప్రెసిడెంట్ పి. శ్రీలస్య, పి.ఎం.సి క్లబ్ ప్రెసిడెంట్ జి. సాయి సుమంత్, కె. సాయి ధనుష్ రెడ్డి, సాయిసత్విక్ (పోస్టర్ డిజైనర్), తోట సాయిచరణ్ (ఎన్‌సిసి ప్రెసిడెంట్), శివ దీపక్ (ఎన్.ఎస్.ఎస్ ప్రెసిడెంట్), కె. శశికాంత్ & నందిని-టెక్నికల్ క్లబ్, పి. వైష్ణవి రెడ్డి (హెచ్‌సి ప్రెసిడెంట్), శ్రీ తేజ పాక (ఎల్ఐటి ప్రెసిడెంట్), టి కార్తీక్ & విశాల్ ఆదిత్య (జి&ఎస్ ప్రెసిడెంట్) వంటి వివిధ క్లబ్‌ల విద్యార్థి అధ్యక్షులు మరియు 280 మంది విద్యార్థులు హాజరయ్యారు

# ఘనంగా కెవిఆర్ కళాశాల వార్షికోత్సవం



సత్తుపల్లి ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) : స్థానిక జె.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నాడు విద్యార్థుల కేరింతల మధ్య వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎండి రెహనా బేగం ఆత్మీయ అతిథులుగా వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ దోమ ఆనంద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2018 నుండి కళాశాలలో చదివిన విద్యార్థులకు వారి వారి గ్రూపుల్లో ప్రథమ స్థానం సాధించిన వారికి బంగారు పతకాలను అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెహానాబేగం మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలంటే కష్టపడి చదవాలన్నారు. వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతులు కల్పనలో సింగరేణి సంస్థ ముందుంటుందని చెప్పారు. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోపి వైస్ ప్రిన్సిపాల్ ఎస్ కె పీర్ సాహెబ్ అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## - క్యాన్సర్ వైద్య నిపుణులు సందీప్ కుమార్ తుల

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16,(విజన్ ఆంధ్ర) : క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, వ్యాధిని మొదటి దశలోనే గుర్తిస్తే చికిత్స సులభం అని లేదంటే అది ప్రాణంతకంగా మరే ప్రమాదం ఉందని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ క్యాన్సర్ వైద్య నిపుణులు సందీప్ కుమార్ తుల అన్నారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని నార్త్ ఇన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యాన్సర్ అనేది ఒకే వ్యాధి కాకుండా అనేక రకాలుగా విభజించబడిన ప్రాణాంతక వ్యాధుల సమూహామని పేర్కొన్నారు. క్యాన్సర్ శరీరంలోని ఏ భాగానికైనా రావచ్చని స్పష్టం చేశారు. ప్రధానంగా కనిపించే క్యాన్సర్ రకాల గురించి వివరిస్తూ బ్రెస్ట్, లంగ్, లివర్, స్టమక్, కొలన్, సర్వికల్, ప్రోస్టేట్, బ్లడ్ (ల్యూకేమియా), స్కిన్ క్యాన్సర్లు ఎక్కువగా నమోదవుతున్నాయని తెలిపారు. యశోద హాస్పిటల్ లో ఆధునిక సాంకేతికతతో కూడిన హైపర్ సైట్ అడ్వాన్స్‌డ్ రేడియేషన్ మెషిన్ ద్వారా క్యాన్సర్ కణతులను స్పష్టంగా గుర్తించి, ఖచ్చితమైన చికిత్స అందించవచ్చని వివరించారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ నిర్దిష్ట కాల వ్యవధిలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ధూమపానం, మద్యం సేవించడం, అశుభ్ర జీవనశైలి, పోషకాహారం లోపం, వ్యాయామం లేకపోవడం వంటి కారణాలు క్యాన్సర్‌కు దారితీస్తాయని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని, అంతే కాకుండా ప్రతి ఒక్కరు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు వైద్యులు సందీప్ తుల సమాధానాలు ఇచ్చారు. క్యాన్సర్‌పై సరైన అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ మల్లేష్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలను అభినందించిన తెలంగాణ రాష్ట్ర అధికారి డాక్టర్ బి రవీందర్ నాయక్



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో, (ఏప్రిల్ 16) : ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి వైద్య ఆరోగ్య శాఖకు మంచి పేరు తేవాలని .డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ రాష్ట్ర అధికారి డాక్టర్ బి.రవీందర్ నాయక్ అన్నారు. గురువారం నాడు సంగారెడ్డి జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రోగ్రాం ఆఫీసర్ తో సమావేశం నిర్వహించారు.ఉదయం ఆందోల్ మండలం లోని తాలెల్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, మెడికల్ ఆఫీసర్ వైద్య సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓపి రిజిస్టర్ పరిశీలించి ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు. మెడిసిన్స్, నేషనల్ ప్రోగ్రామ్స్ సంబంధించిన కార్యక్రమాలు ప్రజలకు అందించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలు అందిస్తున్న ఆరోగ్య సిబ్బందిని ఆయన అభినందించారు.దమధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ తో సమావేశం నిర్వహించి జాతీయ కార్యక్రమాల గురించి అందరి నీ రివ్యూ చేయడం చేశారు. వైద్య అధికారులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి అన్ని కార్యక్రమాలను ప్రజలకు అందరికీ అందుబాటు లో ఉండి ఆరోగ్య సేవలు అందేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. వసంతరావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సునంద, పి ఓ యం సి హెచ్ డాక్టర్ నాగనిర్మల, పి ఓ డి టీ టీ డాక్టర్ శశాంక్, డి టీ సి ఓ డాక్టర్ అరుణకుమారి, డి యం ఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డి యస్ ఓ డాక్టర్ మనోహర్ రెడ్డి మిగతా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కిషన్ దాస్ పేట శ్రీ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు.





సిరిసిల్ల / ఎల్లారెడ్డిపేట/ఏప్రిల్ :17(విజన్ ఆంధ్ర ) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో 16వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వస్తి పుణ్యావాచనము, నవగ్రహారాధన, అష్టదిక్పాలక పూజ, బ్రహ్మ కలశపూజ, స్వామివారికి సింధూర పూజ , రుద్రహోమము ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాన్ని అర్చకులు గౌంగళ్ల ఉమాశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మేగీ నరసయ్య, గాజుల దాసు, నూకల శ్రీనివాసు, వనం రమేష్ ,గాండ్ల ఆంజనేయులు దంపతులు భక్తులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆంజనేయ స్వామివారిని కాంగ్రెస్, బిజెపి ,బిఆర్ఎస్ పార్టీ ల ప్రజాప్రతినిధులు, నాయకులు దర్శించుకునీ మొక్కుకున్నారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**- 47 డివిజన్ కార్పొరేటర్ వెంకట సాయి కృష్ణ**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26,(విజన్ ఆంధ్ర) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 47 వ డివిజన్ మేరవాడ (అభినవ స్కూల్ దగ్గర) లో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకట సాయి కృష్ణ ముఖ్య అతిథిగ హాజరయ్యారు. ప్రజలు వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వేసవిలో ఎక్కువగా నీరు త్రాగాలని, ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు గొడుగు తీసుకెళ్లాలని, అవసరమైతేనే బయటకురావాలని తెలిపారు. వచ్చే వర్షకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. బిపి, షుగర్ ఉన్నవాళ్లు తప్పనిసరిగా ఉదయం నడక మంచిదని, వ్యాయామం తో పాటు ఆహారపు అలవాట్లు అలవర్చు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పాత మంచిర్యాల యు పి హెచ్ సి వైద్యురాలు స్నేహిత, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16,(విజన్ ఆంధ్ర) : వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డా.వేదవ్యాస్, టి-హబ్ ప్రతినిధి డా.శిల్ప లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు జిల్లాలో వెక్టర్-బోర్న్ వ్యాధుల నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని, దోమలు, టిక్స్, ఫ్లీలు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించేందుకు వైద్య శాఖ ముందుండి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సరిపడా నిధులు అందుబాటులో ఉన్నాయని, సరైన విధంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలలో గుంతలు పూడ్చడం, మురుగు కాలువలు శుభ్రపరచడం, నిల్వ నీరు తొలగించడం వంటి పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని, సిబ్బంది తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కార్మికులను వినియోగించి పనులను కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, నెలవారీ ప్రణాళికను అమలు చేయాలని తెలిపారు. జూన్ 12న విద్యా సంవత్సరం పునఃప్రారంభమయ్యే నేపథ్యంలో పాఠశాలలలో 2-3 రోజుల ముందు శుభ్రపరిచే పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా నిల్వ నీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, జూన్ 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు మరొక దశలో వైద్య శాఖ చర్యలు కొనసాగించాలని తెలిపారు. జిల్లాలో మందులు, ద్రావణాలు, పడకలు సమృద్ధిగా ఉన్నాయని, మండల స్థాయిలో సిబ్బంది రోగులకు తగిన సేవలు అందించాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలలో నెల రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కీటక దళిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం, దోమల వృద్ధిని అరికట్టడం, దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించడం కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పాఠశాలలలో దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. నివాసాలలో దోమతెరలు, ఇంటి కిటికీలకు జాలీలు వాడటం, ఇంటి ఆవరణలో, నీళ్ళకుండీలు, బావుల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. బోదకాలు నివారణకు జిల్లాలో సంవత్సరానికి ఒక మోతాదు డిఇసి మాత్రలు వాడడం వ్యాధిగ్రస్తులకు ఉపశమనం కలిగిస్తుందని, జిల్లాలో కీటక జనతా వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టడంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని తెలంగాణ డయాగ్నొస్టిక్స్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు జిల్లాలో వైద్య శిబిరమును ఏర్పాటు చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి తగు వైద్య చికిత్స అందించాలని తెలిపారు. వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తెలిపారు. మధ్యాహ్నము 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఆ సమయంలో ప్రజలు బయటకు రాకుండా ఉండేలా వివరించాలని, అన్ని గ్రామాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగినదని తెలిపారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు గొడుగు, తెల్లటి నూలు వదులు దుస్తులు ధరించాలని, తలపై టోపీ, రుమాలు ధరించాలని తెలిపారు. ఉదయం 11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే ఆరు బయట పని చేసుకోవాలని. వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని గాలి ఉన్న నీడ ప్రదేశానికి చేర్చాలని, 108 ద్వారా ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కార్యక్రమాల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రశాంతి, సబ్ యూనిట్ అధికారి సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎం.టి.ఎస్. శ్రీనివాస్, కిరణ్, ఆర్ఎస్ పద్మ వసుమతి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

# టీజీఈజెఏసి ఆధ్వర్యంలో నేడు కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన..

**- ప్రధాన డిమాండ్ల సాధనకై ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు తరలిరావాలి..**

**- టీజీఈ జెఏసి జిల్లా చైర్మన్ ఎస్.కె జాని మియా, అడిషనల్ సెక్రటరీ జనరల్ తంగేళ్ల జితేందర్ రెడ్డి**



సూర్యాపేట ఏప్రిల్ 16:(విజన్ ఆంధ్ర) : ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొనే ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై టీజీఇ జెఏసి సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో నేడు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంత చేయాలని టిజిఈ జేఏసీ సూర్యాపేట జిల్లా చైర్మన్ ఎస్ కె జానిమియా, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తంగేళ్ల జితేందర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఇరిగేషన్ కార్యాలయం ఆవరణలో నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయుల రెండవ పిఆర్సి 51 శాతం ఫిట్మెంట్ తో వెంటనే అమలు చేయాలని,జూన్ 2 లోపు నివేదిక తెప్పించాలన్నారు. పెండింగ్ బిల్లులు13వేల కోట్ల బకాయిలు ఏక మొత్తంగా విడుదల చేసే పెన్షనర్ల ఇబ్బందులు తొలగించడంతో పాటు ఆరోగ్య కార్డులు అమలు చేయాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, 1.9.2004 ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన వారికి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇవే కాకుండా మరో 64 పెండింగ్ అంశాల పరిష్కారానికి నేడు మధ్యాహ్నం 12.30 నుంచి 1.30 గంటల వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయులతో పాటు కార్మికులు పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిజీఈ జేఏసీ కో చైర్మన్లు ఎస్ సోమయ్య, పుప్పాల వీరన్న, పబ్బతి వెంకటేశ్వర్లు, గెజిటెడ్ అధికారుల సంఘం సెక్రెటరీ పాండు నాయక్, రవికుమార్, కో చైర్మన్ నిమ్మల శ్రీనివాస్,దండ శ్యాంసుందర్ రెడ్డి, భూపతి వెంకన్న,డిప్యూటీ సెక్రెటరీ దున్న శ్యామ్,లక్కపాక ప్రవీణ్, డాక్టర్ బట్టు గోపి, కోశాధికారి ఆకాష్ వర్మ, గెజిటెడ్ లెక్చరర్ల సంఘం కార్యదర్శి కృష్ణ,ఎం సైదులు,పోతురాజు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోటకొండలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం క్రీడలతోఆరోగ్యం..మానసిక ఉల్లాసం- ఎస్సై సతీష్ రెడ్డి



నారాయణపేట ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) : క్రీడలతో మనిషి ఆరోగ్య దృఢత్వం, మానసిక ఉల్లాసం పొందుతాడని నారాయణపేట రూరల్ ఎస్సై సతీష్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యం కలిగి ఉండాలని సూచించా రు. ఆటలు మనిషి బుద్ధిని పెంచుతాయన్నారు. గురువా రం నారాయణపేట మండ లంలోని కోటకొండలో పగడాకుల తిరుపతమ్మ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. "కోటకొండ ప్రీమియర్ లీగ్" సీజన్ వన్ అనే పేరుతో కమిటీ కుర్రాళ్ళు యువజన సంఘం నాయకులు టోర్నమెంట్ ను ఆర్గనైజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడు తూ పరీక్షల సమయంలో మానసికంగా అలసిపోయిన విద్యార్థులు ఇలాంటి ఆటల పోటీల ద్వారా సేద తీరుతార న్నారు. యువకులు , విద్యార్థులు కేవలం సెల్ఫో న్లలో గేములు ఆడుతూ కాలక్షేపం చేయడం కన్నా , మైదానంలో శారీరకంగా ఆటలు ఆడటం మానసిక ఉల్లాసాన్నికలిగిస్తాయన్నారు.బిజెపి రాష్ట్ర నాయకులు పగుడాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలు వీడి శారీ రక శ్రమ చేయాలన్నారు. డ్రగ్స్ కు బానిసలైన యువ కులు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ శారీరకంగా, మానసి కంగా ఉల్లాసంగా ఉండాల న్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వేపూరు రాము లు మాట్లాడుతూ కోటకొండ యువకులు క్రమశిక్షణ , నైపుణ్యం గల వ్యక్తులు అని కొనియాడారు. కలిసికట్టుగా క్రీడా పోటీలు నిర్వహిస్తూ స్నేహభావాన్ని పెంపొందిం చడం అభినందనీయమని కొనియాడారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు పగుడాకుల బాలస్వామి మాట్లాడుతూ క్రీడా నిర్వాహ కులను అభినందించారు. యువకులు సమాజ సేవలో ముందు ఉండటం ఆదర్శం అన్నారు. యువత కదిలితేనే సమాజంలో మార్పులు సాధ్యమని చెప్పారు. తమ తల్లి తిరుపతమ్మ జ్ఞాపకార్థం కోటకొండ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నందుకు కమిటీ కుర్రాళ్లకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ యువత కోసం తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. సర్పంచ్ వెంకట రాములు గౌడ్, ఉప సర్పంచ్ చన్నప్ప యాదవ్ మాట్లాడు తూ క్రీడాకారులకు శుభాకాం క్షలు తెలియజేశారు. అనం తరం జాతీయ గీతం పాడి, పూజా కార్యక్రమం నిర్వహిం చి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు.క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు ఎస్సై, సర్పంచ్ , నాయకులు బ్యాటింగ్ ఆడి బౌలింగ్ చేసి అలరించారు.అభంగాపూర్, తిరుమలపూర్, బొమ్మను పాడు నుంచి క్రీడాకారులు భారీగా తరలివచ్చారు. గ్రామంలోని ఎంపిక చేసిన దాదాపు పది టీములు టోర్నీలో తలపడనున్నాయి. కార్యక్రమంలో టోర్నీ నిర్వా హకులు బొల్లు రాజేష్,మూగి రవి , అంజి , బబ్లు ,వెంకటేష్, రాజు, నవ యువత నాయ కులు పగుడాకుల రవి, బొక్కి సాయిలు, ఎంగలి సిద్ధు కోస్గి బాలప్ప, ఎంగలి నవీన్, ఎంగలి సురేందర్, చుక్క రాజు, చర్లపల్లి అంజి , చెవుల కృష్ణ, బొమ్మల పాడు శేఖర్ ,బీడీల రాజు, ఎడ్ల కురుమయ్య, దుబాయ్ రమేష్, పేట చంద్రప్ప, గుండెగారి కాశీనాథ్, గుండెగారి లక్ష్మయ్య, కే కృష్ణయ్య, తీగలి రాజు, చెవుల రవి , వేపూరు కాంతు రెడ్డి ,కంచె కుమార్ , బీడీల లక్ష్మణ్, బోడెం బాలు, రాము నాయక్ ,చుక్కఆశప్ప ,బొల్లు నరసింహులు, మంగలి యాదయ్య, చుక్క జనార్ధన్, వరుణ్ నాయక్, పగుడాకుల కుర్మయ్య, ,నక్క విజయ్, నక్క నరసింహులు, కోయిల కొండ ఆంజనేయులు, బీడీలు అశోక్, మంగలి సత్తి, బిజెపి, బిఆర్ఎస్ వార్డు సభ్యులు గాజుల భగవాన్ శంకర్, కమ్మరి మహేష్ ,కావ లినరసింహులు, ఈగలి వెంకటేష్ ,సాకలి రామ కృష్ణ ,సాఖ బాలస్వామి, కోసిగి లక్ష్మప్ప ,దాసరి రాము లు, పేందు చందులాల్, చామకూరనారాయణ ,చెవుల మల్లేష్ , భారతీయ జన తా పార్టీ, బిఆర్ఎస్ నాయ కులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## 19 న ఖమ్మం లో బీ ఆర్ ఎస్ పార్టీ మినీప్లీనరి సమావేశానికి లక్షలాదిగా తరలి రండి.

**- వైరా నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు లకావతు గిరిబాబు.**







జూలూరుపాడు ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర): బీ ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి లక్షలాదిగా తరలి రండి అని వైరా నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు లకావతు గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. బీ ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ప్రదాత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్), బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) సూచన మేరకు ఏప్రిల్ 19 న తేదీన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యం లో ఖమ్మం పట్టణంలోని మమత మెడికల్ కళాశాల ఆవరణం లో బీ ఆర్ ఎస్ పార్టీ మినీ ప్లీనరీ సమావేశం ఏర్పాటు చేయడం జరగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు గారు హాజరుకానున్నారు, ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజల కు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయం దౌర్జన్యం తెలంగాణ ప్రజలకు వివరించి తద్వారా రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్ట గతులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ , బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారు, బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, నామ నాగేశ్వరరావు గారు మరియు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొంటారు. కావున వైరా నియోజకవర్గంలోని బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, పీ ఏ సీ ఎస్ మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులు భారీ ఎత్తున పాల్గొని ప్లీనరీ సభను విజయవంతం చేయగలరు అని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం

**- డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి**

**- రోడ్లపై బాధ్యతగా మెలగాలి**

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 16..రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషిచేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం అరైవ్ - అలైవ్ కింద రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సును రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడం ప్రమాదాలకు ముఖ్య కారణమని పేర్కొన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా కంటి పరీక్షలు, శారీరక పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గడువు దాటిన వాహనాలను రోడ్లపైకి రాకుండా చూడాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు.డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం తాగి వాహనాలు నడపకుండా చూడాలని పోలీస్ అధికారులు సూచించారు.వాహనదారులు బాధ్యతగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన గోల్డెన్ అవర్ (ఆస్పత్రికి తీసుకెళ్లే) లోపు చేయాల్సిన ప్రాథమిక చికిత్స పై ప్రజలకు అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. మన పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఆర్టీసీ ఆర్ఎం రాజు మాట్లాడుతూ.మనదేశంలో ఏటా రెండు లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు. సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లో వెళ్లాలని వివరించారు.లిరవాణా శాఖ ఉప కమిషనర్ పెద్దింటి పురుషోత్తం మాట్లాడుతూ.. అతివేగం, అజాగ్రత్త, నిద్రలేమి, మైనర్లు వాహనాలు నడపడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ఎదిగిన పిల్లలు కళ్ళముందే చనిపోతే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదరహిత తెలంగాణకు కృషి చేయాలన్నారు. రహవీర్ పథకానికి శ్రీకారం చుట్టాయన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించే అన్ని ఆసుపత్రుల్లో రహవీర్ కింద రూ.లక్షన్నర వరకు వైద్య సహాయం అందిస్తారని వివరించారు. క్షతగాత్రులను ఆస్పత్రుల్లో చేర్చిన వారికి రహవీర్ కింద 25 వేల బహుమతి అందిస్తారని తెలిపారు.తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నిబంధనలను విద్యార్థులు వివరించాలని సూచించారు.ఈ సందర్భంగా వైద్యులు సిపిఆర్ చేసే విధానం చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్డీవో మహేశ్వర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ గండ్ర శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ వినోద్ స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేతా రెడ్డి, రోడ్డు రవాణా శాఖ , వైద్య , ఆర్ అండ్ బి అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

